సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 9 జనవరి 2025 : పేజీలు 8

# కరువు మండలాలకు కేంద్ర ప్రభుత్వ సహాయం చాలా అవసరం

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడి - కరువు మండలాల్లో కేంద్ర బృందం పర్యటన**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జిల్లాలో తీవ్రమైన కరువును ఎదుర్కొన్న మండలాలకు కేంద్ర ప్రభుత్వ సహాయంతో అవసరమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లాలో కరువు మండలాల క్షేత్ర పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వం సుప్రియ మాలిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల మిగతా 2లో


## కూల్ డ్రింక్ స్టాక్ పాయింట్‌లో
# భారీ పేలుడు

**-రూ.30 లక్షలకుపైగా ఆస్తి నష్టం**



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని చేలూరి వాండ్లపల్లె వద్ద గల కూల్ డ్రింక్ స్టాక్ పాయింట్ లో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో భారీ పేలుడు సంభవించి భవనం పూర్తిగా దెబ్బ తినడంతో పాటు భవనంలోని కూల్ డ్రింకులు, వస్తు సామాగ్రి కాలి సుమారు రూ 30 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది. మంగళవారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో కూల్ డ్రింక్ స్టాక్ పాయింట్ యజమాని టిడిపి నాయకుడు పురుషోత్తం కుటుంబం పక్క భవనంలో నిద్రిస్తుండగా ఉన్నట్టుండి పెద్ద పేలుడుతో మంటలు చెలరేగాయి. హుటాహుటిన పురుషోత్తం తోపాటు పలువురు గ్రామస్తులు మంటలు ఆర్పడానికి తీవ్రంగా కష్టపడ్డారు. ఈ సందర్భంగా యజమాని పురుషోత్తం కు స్వల్ప గాయాలయ్యాయి. ఉదయం ఎస్సై లోకేష్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు సందర్శించి ప్రమాదం జరిగిన విషయాలను కనుగొని విచారం వ్యక్తం చేశారు.

# ల్యాబ్‌ల నిలువు దోపిడి....!



- -పుట్టగొడుగుల్లా డయాగ్నస్టిక్ కేంద్రాలు
- -ఒక్కో డయాగ్నస్టిక్ సెంటర్లో ఒక్కో విధంగా వసూళ్లు
- -ప్రైవేట్ ఆసుపత్రులలోని ల్యాబ్‌లలో అధిక వసూలు
- -కమీషన్ల కోసం అవసరం లేకున్నా టెస్టులు రాస్తున్న వైద్యులు
- -స్కానింగ్ సెంటర్లతోనూ వైద్యుల ఒప్పందాలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లితే అవసరం ఉన్నా లేకున్నా రక్త పరీక్షలు చేయాలంటూ నిట్టనిలువునా దోపిడి చేస్తున్నారు. రోగులు మానసికంగా, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. కొంతమంది ప్రైవేటు వైద్యులు అన్నింటిలో వాటాలు, కమీషన్లతో రోగులను ముంచుతున్నారు.రాయచోటి పట్టణంలో సుమారుగా 50 డయాగ్నస్టిక్ కేంద్రాలు, 26 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. కొన్ని స్కానింగ్ సెంటర్లు అడ్రస్ ఒకచోట నిర్వహణ మరోక చోట ఉన్నాయి. అంతే కాకుండా ప్రతి ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో ల్యాబ్ కూడా ఉంటుంది. ఆసుపత్రికి వచ్చిన రోగులకు డాక్టర్లు అవసరం లేకున్నా రక రకాల రక్త పరీక్షలు చేయించుకోవాలని చెబు తుంటారు. ప్రస్తుతం ప్రతి ఆసు పత్రికి అటాచ్ ల్యాబ్ ఉందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గతంలో నిపుణులైన టెక్నిషియన్లు డయాగ్నస్టిక్ సెంటర్లను నిర్వహించేవారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి అత్యవసరం అయితే రోగులను పంపేవారు. పైగా గతంలో రోగికి తీవ్రమైన అనారోగ్య సమస్య ఉన్నా మొదట వారం రోజులు మందులు రాసిచ్చి తర్వాత కూడా రోగికి జ్వరం తగ్గకపోతే రక్త పరీక్ష లు చేసి వచ్చే రిపోర్టును బట్టి రోగం నిర్ధారించేవారు. కాని ప్రస్తుతం అసుపత్రికి వచ్చే రోగుల నాడి పట్టుకునే వైద్యులు కొందరు, ఓపి పేషంట్ కే కనీసంగా మూడు నుంచి నాలుగు పరీక్షలు రాసిస్తూ దోపిడికి పాల్పడు తున్నారు. ఒక వేళ బయట ల్యాబ్ లకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకుంటే డాక్టర్లు రోగుల పట్ల అసహనంగా మాట్లాడుతున్నారని విమర్శలు వినవస్తున్నాయి. మిగతా 2లో



## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**-రితేష్ రెడ్డి**

**కాశినాయన, మేజర్‌న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బద్వేల్ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సావిశెట్టిపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.. ప్రజా సమస్యలు పార్టీలకు అతీతంగా పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. చెరువుకు నీటి సరఫరా అందించాలని ప్రజలు మిగతా 2లో



# అత్యంత అరుదైన శస్త్ర చికిత్స

**-రాయచోటి చరిత్రలో ఎన్నడూ జరగని చికిత్స -వైద్య బృందంపై ప్రశంసలజల్లు**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చరిత్రలో ఎన్నడూ జరగని శస్త్ర చకిత్సను డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ వైద్య బృందం నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా కలకడకు చెందిన జమాల్ బాష గత 7 సంవత్సరాల నుంచి కాలుకు రక్త ప్రసరణ జరగక చాలా ఇబ్బందులు పడుతుండేవాడు. ఈ క్రమంలో బెంగుళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నా ఫలితం లేకుండా పోయింది. వివిధ ఆసుపత్రులలో సుమారుగా 4 లక్షలు ఖర్చు అయింది. కలకడలోని ఉన్న సొంత ఇంటిని కూడా అమ్మి ఆసు పత్రులకు ఖర్చు చేసినట్లు జమాల్ బాష తెలిపారు. ఈ క్రమంలో మహల్ లోని డాక్టర్ అజాజ్ సలహా మేరకు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ జమాల్ బాషను పరీక్షించి కాలు కింది వరకు రక్త ప్రసరణ కాలేదని అంతే కాకుండా కాలుకు గాయం కూడా అయినట్లు వివరించారు. ఇదే విధంగా మిగతా 2లో




## పుల్లంపేట ప్రీమియర్ లీగ్‌కు రంగం సిద్ధం

- -11 నుండి క్రికెట్ పోటీలు ప్రారంభం
- -ఎస్బివిడి క్రీడామైదానంలోనే పోటీలు
- -ప్రతి ఏడాదిలాగే పుల్లంపేటలో క్రికెట్ వినోదం

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** ఈనెల 11వ తారీకు నుండి రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండల కేంద్రంలో పుల్లంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా సంక్రాంతి సందర్భంగా నిర్వాహకులు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడలకు పుట్టినిల్లు అయిన ఎస్ బి వి డి సభ హై స్కూల్ క్రీడా మైదానంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, మిగతా 2లో



సూర్య
గురువారం
9 జనవరి 2025

## పీలేరు మేజర్ గ్రామపంచాయతీ ఈవోపై చర్యకు డిమాండ్

### -సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గురు మోహన్ తోటిఉద్యోగులను ఇబ్బంది లకు గురిచేయడం,తోటి ఉద్యోగులను చిన్న చూపు చూడడం మానుకోవాలని ఆఫీస్‌లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరమణపై అసభ్య పదజాలంతో మాట్లాడుతూ తోటి ఉద్యోగుల ముందు అవమానపరుస్తున్న ఈఓ గురు మోహన్ ను సస్పెండ్ చేయాలని. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆ మేరకు బాదితులతో కలిసి గురు మోహన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.ఆర్ఓకు వినతిపత్రం అందజేశారు.

## చిన్నప్పనాయుడు  చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కస్తూరి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్యజిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ తిరుణంపల్లిలో రాయి చిన్నప్పనాయుడు, ఇటీవల స్వర్గస్తులైనందున బుధవారం వారి స్వగృహం నందు జరిగిన దశదిన కర్మ క్రియల లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు అనంతరం ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు క్లస్టర్ ఇంచార్జ్ కాకర్ల నాగేశ్వర నాయుడు, యూనిట్ ఇంచార్జ్ నాగినేని రాంప్రసాద్ నాయుడు, అన్నమయ్యజిల్లా రైతుసంఘం అధ్యక్షులు పీ.కే. నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దుగ్గిన వెంకటయ్య, చాపలమడుగు శివయ్య, బూత్ ఇంచార్జ్‌బాబు, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు పులెల రమేష్, రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తేనేపల్లి చిన్న, కస్తూరి శివ  నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అధికారులు పని చేయాలి

### -ఎంపిపి మేడా విజయ భాస్కర్ రెడ్డి



**నందలూరు మేజర్ న్యూస్:** పార్టీలకు అతీతంగా అధికారులు పని చేయాలి అని మండల మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను పార్టీ లతో సంబంధం పెట్టకుండా ప్రజల కోసం ప్రభుత్వం అందించే పథకాలు అందరికీ సమానంగా అందేలా చూడాలని  అధికారులకు చెప్పడం జరిగింది.  రాజకీయాలు అనేటివి శాశ్వతం కాదు అని అధికారులు శాశ్వతం అని కాబట్టి మీరు చేసే పనులే ప్రజలు దగ్గరుండి మన్ననలు పొందుతారని ఆయన అన్నారు. అధికారులు రాజకీయ పార్టీలతో ముందుకు సాగితే వారి మనుగడకే సమస్య అని అన్నారు.

## నారా లోకేష్ యువసేన సేవా కార్యక్రమాలు శభాష్

### - కంచర్ల చింటూను ప్రశంసించిన సీఎం చంద్రబాబు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నారా లోకేష్ యువసేన చేపడుతున్న సేవా కార్యక్రమాలు బేషుగ్గా ఉన్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకేష్ యువసేన వ్యవస్థాపకులు కంచర్ల చింటూను ప్రశంసించారు.కుప్పం పర్యటనలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు కంచర్ల చింటూ సీఎం చంద్రబాబును కలిశారు.ఇందులో భాగంగా లోకేష్ యువసేన తరపున చేపట్టిన కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు.ఈ సందర్భంగా చింటూ మాట్లాడుతూ తాము యువ నాయకుడు నారా లోకేష్ మీద అభిమానంతో లోకేష్ యువసేనను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

## గణతంత్ర దినోత్సవవేడుకలకు మైసూరు వారిపల్లి సర్పంచ్ సంయుక్త



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య: ఉమ్మడి జిల్లాలో వైసీపీ పాలనలో జనసేన తరపున గెలిచిన మైసూరువారిపల్లె సర్పంచ్ సంయుక్త తన పంచాయతిని ఆదర్శంగా తీర్చిదిద్దటానికి సాక్షాత్తు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్నే గ్రామసభకు ఆహ్వానించి తీసుకువచ్చింది, ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఢిల్లీకి వెళ్లే అతిథిగా ఎన్నికైంది. దీనిపై జనసేన నాయకులు కూటమి నాయకులు, మైసూరువారిపల్లె ప్రజలు బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తంచేశారు.

## పుల్లంపేట ప్రీమియర్ లీగ్‌కు రంగం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)** అద్భుతమైన పచ్చని క్రికెట్ గ్రౌండ్లో క్రికెట్ సంబరాలు జరుగుతున్నాయి. దాదాపు 24 జట్లు ఈ పోటీలలో పాల్గొంటూ ఉండగా ఇప్పటికే 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే మ్యాచ్ షెడ్యూల్ ను నిర్వాహకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పుల్లంపేట లో నిర్వహించే కార్క్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంతో ఆదరణ ఉందని, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తామని, ప్రతి ఏడాది సంక్రాంతి పండుగలో భాగంగా క్రికెట్ పండుగను నిర్వహించడం ఎన్నో సంవత్సరాలుగా ఉందని, ఈ ఏడాది కూడా ఇక్కడ నిర్వహించే పోటీలు ఇక్కడ పాల్గొనే క్రీడాకారులకు మంచి అనుభూతిని ఇచ్చేలా పోటీలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ఈ క్రీడా మైదానంలో క్రికెట్ ఆడిన ప్రతి ఒక్కరు ప్రత్యేక అనుభూతిని పొందుతారని, 19వ తేదీ ఫైనల్ మ్యాచ్ జరగనున్నదని వారు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**విన్నవించు కోవడంతో చెరువులకు సంబంధించి ప్రత్యేక సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అతి త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో వారిపై చర్యలు తప్పమన్నారు. సావిశెట్టిపల్లె,అక్కెంగుండ్ల గ్రామ పొలాల్లో వందల ఎకరాల భూములను ఇతర రాష్ట్రాలకు చెందినవారు ఆక్రమణకు గురి చేశారని ఆయన దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా ఈ భూ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాలలో సిమెంటు రోడ్లు స్ట్రీట్ లైట్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు.గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నాయని విషయంపై సర్వే నిర్వహించాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్  ఉపాధ్యక్షుడు బంగారు గురివిరెడ్డి, మండల నాయకులు రాజా రెడ్డి,బసిరెడ్డి రవీంద్ర రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, డి.వి.సుబ్బారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరువు మండలాలకు కేంద్ర ప్రభుత్వ సహాయం చాలా అవసరం

**(మొదటి పేజీ తరువాయి)**బృందం జిల్లాలోని బి.కొత్తకోట, వాల్మీకిపురం, మదనపల్లె,తంబళ్లపల్లె తదితర మండలాలను సందర్శించారు.కేంద్ర ప్రభుత్వ బృందం వివిధ మండలాలను సందర్శించిన సందర్భంగా కేంద్ర బృందం,ఖరీఫ్ సీజన్లో పడిన వర్షపాతం,పశువులకు అందుబాటులో ఉన్న పశుగ్రాసం,పండించిన పంటల నష్టాలు తదితర విషయాలపై  స్థానిక రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వివిధ రకాల పథకాలను ఉపయోగించుకొని పశుగ్రాసం సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. మండలాలను సందర్శించిన అనంతరం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కేంద్ర బృందం మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో నమోదైన కరువు తీవ్రత కరువు మండలాలపై కేంద్ర బృందానికి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరులో అన్నమయ్య జిల్లాలోని 19 మండలాలను తీవ్రమైన కరువు మండలాలుగా ప్రకటించిందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ,జిల్లా పశుసంవర్ధక శాఖ,జిల్లా ఉద్యానవన శాఖ,డ్వామా,గ్రామీణ నీటి సరఫరా శాఖ తదితర శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన వివిధ విషయాలపై కేంద్ర బృందానికి వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 30 మండలాలకుగాను 19 మండలాలు అత్యంత తీవ్రమైన కరువును ఎదుర్కొన్నాయని,వివిధ శాఖల జిల్లా అధికారులు అందించిన నివేదికల మేరకు కరువు మండలాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వ బృందాన్ని కోరారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత అరుదైన శస్త్ర చికిత్స

**(మొదటి పేజీ తరువాయి)**ఉంటే భవిష్యత్తులో ప్రాణానికే ప్రమాదం ఉంటుందని  సూచించారు. వెంటనే ఆపరేషన్ చేసి కాలు తీసివేయాలని సూచించారు. అనంతరం రోగి, రోగి బంధువుల అనుమతి మేరకు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ వైద్య బృందం ఆపరేషన్ చేసేందుకు సమ్మతించారు. ఈ వైద్య బృందంలో డాక్టర్ రాజా, డాక్టర్ అజాజ్, డాక్టర్ వెంకటశివ, డాక్టర్ అనిల్, స్టాప్‌నర్సు గౌరిలు ఉన్నారు. ఈ వైద్యబృందం సుమారుగా 4 గంటల పాటు శ్రమించి ఆపరేషన్ ను విజయవంతం చేశారు. ఈ ఆపరేషన్ రాయచోటి చరిత్రలో నిలిచిపోయే ఆపరేషన్ అని చెప్పవచ్చును. ఇంత వరకు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ చేయడం ప్రప్రథమం.

### వైద్య బృందంపై ప్రశ్నంసల జల్లులు..

రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ వైద్య బృందంపై పలువురు ప్రశ్నంసల జల్లు కురిపిస్తున్నారు.  ఈ సందర్భంగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ బండారు కిరణ్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని జిల్లా ఆసుపత్రిలో కూడా ఈ విధమైన అరుదైన బిలోనీ ఆపిటీషన్ శస్త్ర చికిత్స జరగలేదని మొట్టమొదటి సారిగా రాయచోటిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ విజయవంతం చేసిన వైద్య బృందాన్ని అభినందించారు. అదే విధంగా డాక్టర్ మహేశ్వర రాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు.

## ల్యాబ్‌ల నిలువు దోపిడీ...!

**(మొదటి పేజీ తరువాయి)****పుట్ట గొడుగుల్లా డయాగ్నస్టిక్ కేంద్రాలు:** ప్రభుత్వ నిబంధనల మేరకు డిఎంఎల్ టి చేసిన వారు డయాగ్నక్ సెంటర్లను నిర్వహించాలి. ల్యాబ్ ల పనితీరును ఎప్పటికప్పుడు వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షించాల్సి ఉండగా నిద్రమత్తులో జోగుతుందని విమర్శలు వినవ స్తున్నాయి. అనారోగ్యానికి గురైన రోగులను వైద్యులతో పాటు డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహాకులు దోపిడి చేస్తున్నారు. వైద్యులు సిఫార్స్ చేసిన డయాగ్నస్టిక్ సెంటర్లోనే రక్త పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. అందుకు భిన్నంగా రోగి మరో డయాగ్నస్టిక్ సెంటర్లో పరీక్షలు చేయించుకుంటే ఆ రిపోర్టులు సక్రమంగా లేవంటూ వైద్యం చేసేందుకు నిరాకరిస్తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. తాను సిపారస్సు చేసిన డయాగ్నస్టిక్ సెంటర్ లో పరీక్షలు చేయించుకుని వస్తేనే వైద్యం చేస్తానని సాధారణ వైద్యుల నుంచి నిపుణులైన వైద్యుల వరకు రోగులపై వత్తిడి తెస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.  తమకు కమీషన్లు వచ్చే డయాగ్నస్టిక్ సెంటర్లకు మాత్రమే వైద్యులు రోగులను సిపారస్సు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రోగి అనారోగ్యానికి సంబందించి వైద్య పరీక్షలు చేయించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా కమీషన్ల కోసం కొంతమంది వైద్యులు అవసరం ఉన్నా లేకున్నా వివిధ రకాల పరీక్షలు రాసి ఇస్తున్నారు.

**ఒక్కొ ల్యాబ్ వారు ఒక్కొ పరీక్షకు ఓ విధంగా వసూలు :** రాయచోటి పట్టణంలో సుమారుగా 50 వరకు డయగ్నస్టిక్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కొ కేంద్రం వారు ఒక్కొ రక్త పరీక్షలకు ఓ విధంగా వసూలు చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మావి కొత్త మిషన్లు అని పరీక్షల రిపోర్టు సరిగా ఉంటాయని చెబుతున్నారు. కిడ్నీ ప్రొఫైల్ పరీక్షకు రూ.300, లివర్ టెస్టుకు రూ.500, థైరాయిడ్ టెస్ట్ కు  రూ. 600, బ్లడ్ యూరియా టెస్టుకు రూ.250, యూరిక్ యాసిడ్ టెస్టుకు రూ. 200, ఎలక్ట్రోలైట్స్ టెస్టు కు రూ.500, టైఫాయిడ్, మలేరియా నిర్ధారణకు రూ.350, షుగర్ టెస్టుకు రూ. 50, డెంగ్యూ నిర్ధారణ టెస్ట్ కు రూ.600, క్యాల్షియం పరీక్షకు రూ.200, కామెర్ల పరీక్షకు రూ. 200, హెచ్ఐవి పరీక్షకు రూ.300 వసూళ్లు  చేస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లో వైద్యులకు ఇచ్చే కమీషన్ బట్టి వివిధ రకాల ఫీజులు వసూలు చేస్తున్నారు. డయాగ్నక్ సెంటర్ల వద్ద వివిధ పరీక్షలకు సంబంధించి ధరల పట్టికను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఆ విషయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు డయాగ్నస్టిక్ సెంటర్లలో ధరల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆర్ఎంపి డాక్టర్లు మరింత దోపిడీ :** ఆర్ఎంపి డాక్టర్లు డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులతో కుమ్మక్కై రోగులను పీల్చి పిప్పి చేస్తున్నారు. అర్హత లేని ఆర్ఎంపి వైద్యులు రక్త పరీక్షలు రాయడం గమనార్హం. డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహకులు ఇచ్చే నివేదికలో వ్యాధి సోకిందా లేదా తదితర వివరాలు పొందుపరచడంతో వాటిని బట్టి ఆర్ఎంపిలు తమకు తెలిసినా వైద్యంను రోగులకు చేస్తున్నారు. అంతే కాకుండా ఆర్ఎంపిలు తెలియని వైద్యంచేసి పలువురు ఇబ్బందులు పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా వైద్య అధికారులు ప్రాథమిక చికిత్స కేంద్రాలను తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మామిడి పంట రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపైన శిక్షణ కార్యక్రమం



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలంలో చిన్న మండెం పడమటి కోన యూనిట్ పరిధిలో ఉన్న మామిడి రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాల పైన రైతు సాధికార సంస్థ- ఏపీసీఎన్‌అఫ్‌వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్ర మంలో ఏడిఏ శ్రీలత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాలు పొందాలని మన ఆరోగ్యాలతో పాటు నేల ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ప్రతి రైతు ద్రవ జీవామృతం మరియు ఘనజీవామృతం వేసుకుని భూసారాన్ని పెంచుకోవాలని చెప్పారు. ఏపిఎం రెడ్డమ్మ మాట్లాడుతూ రసాయన ఎరువులు మరియు పురుగుమందులు అధిక మోతాదులో వాడడం వలన అనేక రకమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వాటన్నిటి నుండి బయటపడాలి అంటే ప్రతి రైతు కచ్చితంగా ప్రకృతి వ్యవసాయం ఆచరించాలని చెప్పారు. అలాగే మహిళా సంఘాల ద్వారా రైతు ఉత్పాదక సంఘం ఏర్పాటు చేస్తున్నామని మహిళా రైతులు అందులో సభ్యులుగా చేరి వాటిలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ మండల టీం లీడ్ చందు రెడ్డి మామిడి పంటలో పాటించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు తెలియజేశారు. మామిడిలో వచ్చే ప్రధాన పురుగులు తెగుళ్ల నివారణకు ప్రకృతి వ్యవసాయ కషాయాలు ద్వారా ఏ విధంగా నివారించుకోవచ్చు అనేది క్లుప్తంగా వివరించారు. మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పద్మావతి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పాటించిన పంట ఉత్పత్తులకు మార్కెటింగ్‌లో ఉన్న అవకాశాలను తెలియజేశారు. ట్రైనింగ్ లో భాగంగా ప్రకృతివ్యవసాయ ఆదర్శ రైతు మురళి కృష్ణ మామిడి తోటలను రైతులు పరిశీలించి వారు పాటించిన పద్ధతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిసి రెడ్డెన,అంజలి,ఏఈఓ బ్లెస్సి, అనూష, విఏఏ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఇంటర్న్, రైతులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ నిలయం బాలికల జూనియర్ కళాశాల

– ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు అత్యుత్తమ విద్యాబోధన జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం కళాశాల అధ్యాపకులు వెంకటరమణ,సాయిశంకర్ రెడ్డి,రెడ్డెప్ప రెడ్డిలతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామారావు కాలనీలోని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్ కళాశాలలు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ముఖ్యంగా 2022-23,2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో అత్యంత మార్కులు సాధించడం జరిగిందని గుర్తుచేశారు. నీట్, ఈఏపీసెట్, ఏఐఈఈఈలకు కోచింగ్ తోపాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తామన్నారు. యోగ, ధ్యానం కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తల్లికి వందనం, స్కాలర్షిప్స్ వర్తిస్తాయన్నారు. కావున ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాలలో చేరిబంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సంవత్సరాల తరబడి పరిష్కారం నోచుకోని రెవెన్యూ సమస్యలు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తాసిల్దార్ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కావాలి అంటే కాళ్లు అరిగేలా తిరగాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు గత రెండు సంవత్సరాలకు పూర్వమే నా భూమి ఆన్లైన్ చేశారని అప్పటినుండి ఇప్పటివరకు భూమి పాసుబుక్కు రాకపోగా రెవెన్యూ అధికారులను అడిగితే ఎప్పుడు వస్తాదో తమకు తెలియదని దాటవేస్తున్నారే తప్ప తనకు న్యాయం జరగడం లేదని వాపోతున్నారు ఇప్పటికే రెండుసార్లు రీప్లేస్మెంట్ పాస్బుక్ కోసంఅప్లై చేశానని అయినప్పటికీ కూడా పాసుబుక్ రాలేదని తను ఆర్థిక పరిస్థితి సరిగా లేదని బ్యాంకుకు లోన్ కోసం వెళితే పాస్ బుక్కు అడుగుతున్నారని ఆన్లైన్ లో ఉందని చెప్పిన వారు వినడం లేదని తనకు పాస్ బుక్ ఎప్పుడు వస్తుందో రెవెన్యూ అధికారులు తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నారు భాకరాపురం పొలానికి సంబంధించిన వెంకట సుబ్బయ్య సన్నాఫ్ రోశయ్య ఈ పాసుబుక్ అప్లికేషన్ నంబర్0124 02168 494 అలాగే రాజు కుంట పంచాయతీ అనుంపల్లి గ్రామానికి చెందిన రాజు కుంట రెవెన్యూ పొలంలో ఆన్లైన్ పాస్ బుక్ కి అప్లై చేశాడు అతనికి కూడా గత పాసుబుక్కు రాక అనేకసార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉండడం జరుగుతున్నది సంబంధిత అధికారులు



వివరణ అడగగా తాముమాత్రము ఆన్లైన్ లో పాస్బుక్ అప్రూవల్ చేశామని సాంకేతిక కారణాల వల్ల పాస్బుక్కులు రావడం లేదేమో నని వారు తెలియజేయడం జరిగింది బాధితులు మాత్రం పాస్ బుక్కులు కోసం ఎదురుచూస్తున్నారు.

# చంద్రబాబును కలిసిన సీనియర్ మైనార్టీ నాయకుడు పఠాన్ మౌలా



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును చిత్తూరుజిల్లా కుప్పంలో రైల్వే కోడూరు కూటమి, మైనార్టీ నాయకుడు పఠాన్ మౌలా కలిశారు. తాను 25 ఏళ్లుగా టిడిపిలో ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని విజయవంతం చేశామని ముఖ్యమంత్రికి విన్నవించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు తదితర అంశాలపై వివరించామని తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను విజయవాడ క్యాంప్ కార్యాలయంలో కలవాలని తెలిపారు.

# పాత్రికేయులను బెదిరిస్తే ఉపేక్షించేది లేదు

జిల్లా ఎస్పీకు 10టీవీ విలేకరి ఫిర్యాదు

జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రామక్కపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం నాయుడు (మణి) 10 టివి విలేకరి కూరాకు శ్రీనివాసులు ను ఫోన్ ద్వారా బెదిరించాడు. సుబ్రహ్మణ్యం నాయుడు పై అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను కలిసి 10 టివి విలేకరి కూరాకు శ్రీనివాసులు ఫిర్యాదు చేశాడు. దీనిపై వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకరిని బెదిరింపులకు పాల్పడ్డ సుబ్రహ్మణ్యం నాయుడు పై వెంటనే కేసు నమోదు చేసి అతనిపై బైండోవర్ కూడా చేయాలని రాజంపేట డిఎస్పి సుధాకర్ ను ఆదేశించారు. పాత్రికేయులు పై బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# సిల్వర్ జూబ్లీ సరే...ఆత్మహత్యల సంగతేంటి?

– సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు విద్యార్థుల ఆత్మహత్యలకా? – 25 సంవత్సరాల ఇంజనీరింగ్ కళాశాల ఎంతమంది విద్యార్థులు ప్రాణాలు తీసింది

**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట నియోజ కవర్గం లోని బోయినపల్లి గ్రామంలో అక్రమంగా నిర్మించబడిన అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పలువురు ప్రముఖులచే నిర్వహిస్తూ గొప్పలు చెప్పుకుంటున్న ఈ యాజమాన్యం అదే కళాశాలలో మృతి చెందిన విద్యార్థుల తండ్రి తల్లిదండ్రులకు ఏం సమాధానం చెబుతుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర ప్రశ్నించారు. ఆ కళాశాలలో జరుగుతున్న అవకతవకలపై జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫిర్యాదుల పరంపర వెల్లువెత్తుతుంటే, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ఈరోజు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో పాల్గొని ఆ కళాశాలలో మరింత మంది విద్యార్థులు చనిపోవడానికి ప్రోత్సహిస్తున్నారని అర్థమవు తుందన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ కీ ఎందరో విద్యార్థుల ఆత్మహత్యల ప్రతి ఫలమని ఆయన తెలిపారు. విద్యార్థినిల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించకపోగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో పాల్గొన్న అధికారులే కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలలో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు. యాంటీ డ్రగ్స్ పేరుతో విద్యార్థులచే ఆరు కిలో మీటర్ల ర్యాలీ నిర్వహించిన అన్నమాచార్య విశ్వవిద్యాలయమే ఒక డ్రగ్స్ దుకాణం అని, అది తెలుసుకోలేని అధికారులు రాజకీయ నాయకులు వత్తాసు పలకటం దురదృష్టకర మన్నారు. ఏ కళాశాల నిర్మించడానికి గత 25 సంవత్సరాల కిందట బోయినపల్లి తాళ్లపాక గ్రామానికి మధ్యలో ఉన్న చెరువులు ,కుంటలు, స్మశానాలు, డీకేట్ భూములనే ఆసరాగా తీసుకొని రాజకీయ పలుకుబడితో అక్రమంగా చొరబడి సెంటుకు సెంటై ఈరోజు వందల ఎకరాలకు ఆక్రమించి వేల కోట్లకు పడగెత్తి పేదలైన తల్లిదండ్రులను ఆసరాగా చేసుకుని విద్యార్థుల బలహీనతలను ఆసరాగా చేసుకుని తల్లిదండ్రుల రక్తాన్ని జలగల వలె పీల్చి పిప్పి చేస్తున్న వైనం ఈ రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానిదే అన్నారు. గత నెల కిందట ప్లేస్మెంట్ ట్రైనింగ్ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి 15 వేల రూపాయలు తీసుకొని దాదాపుగా మూడు కోట్ల రూపాయలు స్కాంకు పాల్పడినటువంటి ఈ యాజమాన్యం నామమాత్రపు స్కిల్ డెవలప్మెంట్ పేరుతో అన్నమాచార్య కళాశాల కాస్త విశ్వవిద్యాలయంగా రూప దాల్చారన్నారు. చెరువులు కుంటలు ఆక్రమణలను పై ప్రభుత్వ అధికారులు కళాశాలకు నోటీసులు జారీ చేశారని, కళాశాల ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు కూడా చెల్లించలేదని, మరి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ఇటువంటి కళాశాలలో వేడుకలకు పెద్దపెద్ద వారు



రావడం చూస్తుంటే అవినీతికి తప్ప న్యాయానికి పెద్దపెద్ద వారు మద్దతు పలకరని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఒక రాష్ట్ర గవర్నర్‌గా నిబంధనలకు వ్యతిరేకిస్తున్న అన్నమాచార్య యూనివర్సిటీ ప్రారంభానికి రావడం చూస్తుంటే పరిస్థితి ఎంతో అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మండల అధ్యక్షుడు పృథ్వి గోపి నాని రెడ్డీయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
9 జనవరి 2025

# రాజ్యాంగ లక్ష్యాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

– విద్యార్థి దశ నుండే రాజ్యాంగం పై అవగాహన ఉండాలి – న్యాయ చైతన్య సదస్సులో ఐఏఎల్ డిమాండ్




**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ లక్ష్యాలను విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి తెలుసుకోవడానికి పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగ లక్ష్యాలను చేర్చాలని భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ అన్నారు. భారత రాజ్యాంగం చట్టాలపై అవగాహన న్యాయ చైతన్య సదస్సు అనే అంశంపై స్థానిక శ్రీ చందన శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు భారత న్యాయ వాదుల సంఘం ఆధ్వర్యంలో చైతన్య సదస్సును బుధవారం సాయంత్రం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ మనదేశంలో ఐదువేల పైచిలుకు కులాలు పదుల సంఖ్యలో మతాలు ఉన్నాయని ఆయా మతాలకు సంబంధించి మత గ్రంథాలు ఉన్నాయని ఆయా మతాలకు సంబంధించిన హక్కులను రక్షించే విధంగా ఆయా మతగ్రంథాలుఉన్నాయనిఆయా మతస్తులు నమ్ముతు న్నారని అయితే భారత రాజ్యాంగం దేశంలోని అన్ని కుల మతాల హక్కులను రక్షించే విధంగా భారతదేశంలో ఒక పవిత్ర గ్రంథంగా ఉందని రాజ్యాంగం ఆధారంగానే దేశంలోని అన్ని చట్టాలు తయారవుతాయని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండే భారత రాజ్యాంగం లక్ష్యాల గురించి విద్యార్థి దశ నుండి తెలుసుకోవ డానికి పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మహిళా చట్టాల గురించి న్యాయవాది ఆనంద్ కుమార్ బాల్య వివాహాల చట్టం గురించి న్యాయవాదిపై రెడ్డయ్య ట్రాఫిక్ చట్టాల గురించి న్యాయవాదిధనుంజయ్‌కుమార్ పర్యావరణం గురి ంచి న్యాయవాది నాగ ముని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధిక చట్టం గురించి న్యాయవాది రవిశంకర్ ఇతర చట్టాల గురించి హెూమియోన్ భాష ఆర్డి ఆనంద్ మాట్లాడారు అంతకుముందు ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావుచందనశ్రీఒకేషనల్‌జూనియర్ కళా శాలరాజేశ్వరమ్మప్రిన్సిపల్‌సుబ్బరాయుడు మాట్లా డుతూ విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాం గంపై చట్టాల పైన అవగాహన కల్పించినందుకు న్యాయవాదులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# 21 మందికి ఉచిత కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు

– లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో 21 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మెన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేసుకొన్న 21 మందికి విజన్ టెస్టులు నిర్వహిం చడం జరిగింది.అలాగే కంటి వైద్యులు సలహాలు, సూచనలు అందించి మందులు ఇచ్చి వారిని ఇండ్లకు పంపడం జరిగింది.ఈ సంద ర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మాత్రమే విజన్ టెస్టుల్లో,క్యాటరాక్ట్ సర్జరీలు చేయడంలోను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు.అ లాగే ఆపరేషన్ చేసుకున్న వారికి నాలుగు వారాల పాటు ప్రత్యేకంగా పర్య వేక్షణ కూడా ఉంటుం దన్నారు.గ్రామీణ పట్టణ ప్రాం తాల్లోని దృష్టి లోపాలు ఉన్న పేదలను గుర్తించి వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు చేసి అంధకారం దూరం చేసే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ నివేదిత,పిఆర్వో గౌతంరెడ్డి లు పాల్గొన్నారు.

# మాలేనత్తం మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల ఎక్స్ గ్రేషియా

– ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రామసముద్రం మండలం,మాలేనత్తం పంచాయతీ, సింగంవారి పల్లి గ్రామప్రజలు వెంకటేశ్వరస్వామి దైవ దర్శనానికి కాలినడగా వెళ్తున్న సందర్భంలో మంచులో ప్రమాదవశాత్తు అంబులెన్సు ఢీకొని ముగ్గురు మరణించడం జరిగింది.వారి కుటుం బాలనిఆదుకోవాలనికోరుతూ మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా మంగళవారం ఉదయం కుప్పం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదుని కలిసి బాధితులు,వారి కుటుంబాల గురించి తెలియజేశారు.వెంటనే ముఖ్యమంత్రి మరణించిన వారి ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం మదనపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాద విషయాన్నీ తెలిపిన వెంటనే సీఎం దిగ్భ్రాంతికి గురయ్యారని వారికి ప్రభుత్వం తరఫున రూ.3 లక్షల పరిహారం అందిస్తామని తెలిపారు.దీనిపై తాను విజయవాడకు వెంటనే లెటర్ పంపించి నష్టపరిహారం మృతుల కుటుంబాలకు అందజేసేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు.ముఖ్యమంత్రి గొప్ప మానవతా వాది అని మరోసారి నిరూపించుకున్నాడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ కే.ప్రమీల,టిడిపి నాయకులు రాగినేని రఘుపతి నాయుడు,బాబా తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం

తాహసిల్దార్ అరవింద కిషోర్

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండల పరిధిలోని రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తాహసిల్దార్ అరవింద్ కిషోర్ తెలియజేశారు. బుధవారం పుల్లంపేట మండలం కేతరాజు పల్లి లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, రేషన్ కార్డులు, దేవదాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, పెన్షన్ సంబంధించి 99 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు.ఈ సందర్భంగా అరవింద్ కిషోర్ మాట్లాడుతూ పుల్లంపేట మం డలంలో అన్ని రెవిన్యూ విలేజ్‌లో నిర్వహించామని, అర్జీల రూపంలో వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని, దాదాపు నెలరోజుల పాటు జరిగిన సదస్సులో అధికారులు ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కార మార్గం చూపేందుకు కృషి చేస్తున్నారని, రెవిన్యూ కు సంబంధించి తమ పరిధిలో ఉండే ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్‌శ్రీరాములు,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

# రైతులు వెంటనే కౌలు చెల్లించి రసీదు తీసుకోవాలి



**రామాపురం మేజర్‌న్యూస్:** జిల్లాలో దేవాదాయ భూములను కౌలుకు తీసుకున్న రైతులు వెంటనే కౌలు చెల్లించి రసీదు తీసుకోవాలని జిల్లా దేవా దాయ శాఖ అధికారి సి విశ్వనాథ్ అన్నారు బుధ వారం ఆయనమండలం లోని చిట్లూరు గ్రామంలో జరుగిన రెవెన్యూ సదస్సుకు జిల్లా హాజర య్యారు. ఈ సదస్సులలో భాగంగా దేవాదాయ శాఖ నుంచి సి.శివయ్య, తనిఖీదారుడు కడప వారు హాజరవుతూ 321 ఎకరాలకు గాను 161 ఎకరాలు దేవుని పేరుతో రెవెన్యూ రికార్డులు కలవు. మిగిలిన 160 ఎకరాలకు రెవెన్యూ రికార్డులలో దేవాలయాల పేరుతో మ్యుటేషన్ కొరకు, పట్టాదారు పాస్ పుస్తకాల కొరకు, సర్వే చేయుటకు, ఆక్రమణ దారులను గుర్తించుటకు చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. దేవాలయ భూముల ఆక్రమణదా రులను చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి నియమ నిబంధనల మేరకు ఆక్రమణలను తొలగిస్తామని తెలియజేశారు. కొన్నిచోట్ల దేవాలయభూములను అనుభవిస్తూకౌలు చెల్లించకుండా అనుభవిస్తున్నారని ఇటువంటి రైతులు వెంటనే దేవాలయాలకు కౌలు చెల్లించి మండల ఎండోమెంట్ అధికారుల నుంచి తగిన రసీదులు పొందగలరని తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



**రామాపురం మేజర్‌న్యూస్:** గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో చేపట్టిందని తహశీల్దార్ రామాంజ నేయులు అన్నారు. మండలంలోని చిట్లూరులో బుధ వారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు ను పరిష్కరించుకోవడానికి ప్రజలు రెవిన్యూ సదస్సును వినియోగించుకుని పరిష్కరించుకోవాలన్నారు. భూమి కొలతలు తక్కువఉన్న ఆన్లైన్ సమస్యలు ఉన్న రిసర్వే లో భూమి తక్కువ చూపించిన వన్ బి అడంగల్ ఇతర సమస్యలున్న ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరి స్తామన్నారు. అనంతరం గ్రామ ప్రజలు తమ భూ సమస్యలపరిష్కారం కోసం అర్జులు అందజేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి.మని. దేవదాయ శాఖ అధికారి అధికారి విశ్వనాథ్ టిడిపి నాయకులు సురేంద్ర రెడ్డి.దేవదర్శన్ రెడ్డి. చిన్న కృష్ణారెడ్డి. రామకృష్ణ గౌడ్. తుమ్మల ఓబులేసు. ప్రభాకర్‌లక్ష్మయ్యమానిటింగ్‌విజిలెన్స్‌కమిటీసభ్యులు గంప వెంకటరమణ. రెవిన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామాపురం మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులుగా గురు శేఖర్



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని రామపురం మండలం కల్ప నాయునిచెరువుకుచెందిన కొండబోయిన గురు శేఖర్ బుధవారం తంబళ్ల పల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామాపురం మండల్ బీసీ సెల్ అధ్యక్షునిగానియామక పత్రాన్ని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజు రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షునిగా పదవి ఇచ్చినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల చేయూత ఉపాధ్యక్షులు మహేష్ లు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ అందజేత

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) సబ్జెక్టు నిపుణులతో తయారు చేయించినటువంటి పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను బుధవారం మండల విద్యాధికారులు జి చక్రధర్ రాజు డి నాగతిరుమలరావు చేతుల మీదుగా బీపీ శేషయ్య సంస్కృత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు వరదారెడ్డికి ఎస్టియు మండల అధ్యక్షుడు సయ్యద్ సర్ తాజ్ హుస్సేన్ ,ప్రధాన కార్యదర్శి వి.సిద్దయ్య అందజేశారు. ఈ సందర్భంగా విద్యాధికారులు జి చక్రధర్ రాజు, డి నాగ తిరుమల రావు మాట్లాడుతూ ఎస్‌టియు స్టడీ మెటీరియల్ విద్యార్థుల మంచి మార్కులు పొందడానికి బాగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు ముగిసే వరకు మొబైల్ ఫోన్లు,ఆటలు, సినిమాలకు దూరంగా ఉండి పబ్లిక్ పరీక్షలకు బాగా సన్నద్ధమై పుల్లంపేట మండలంలో వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కొమ్మ శివప్రసాద్,ఉపాధ్యాయులుభానుప్రకాష్,ఓబులేసు, స్రవంతి పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య విద్యాసంస్థలపై సమగ్ర విచారణ చేపట్టాలి

### ఆర్ఎస్యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్




కడప, మేజర్‌న్యూస్ : కడప ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై సమగ్ర విచారణ చేపట్టాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ – ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో కడప ఆర్జెడి కార్యాలయం ఎదుట బుధవారం నాడు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆర్జెడి, ఎడి బాబు కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ కడప ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు పై ప్రత్యేక కమిటీతో సమగ్ర విచారణ చేపట్టాలని గత కొన్ని రోజుల నుంచి అనేక సంఘటనలు శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో జరుగుతున్నాయి. చూసుకున్నట్లయితే కడప నగరంలోని హాస్టల్ క్యాంపస్ లో ఒక పిల్లవాడు విద్యుత్తు షాక్ తో అక్కడికక్కడే మరణించడం జరిగింది. మరో క్యాంపస్ లో ఒక విద్యార్థి తప్పిపోయాడు. విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి మా పిల్లవాడు ఎక్కడ అంటే సక్రమంగా సమాధానం చెప్పకపోగా విద్యార్థి తల్లిదండ్రులపై దురుసుగా యాజమాన్యం ప్రవర్తించడం జరిగింది. రాజంపేట బోయినపల్లి బైపాస్ రోడ్ లో ఆగి ఉన్న లారీ ను శ్రీ చైతన్య విద్యాసంస్థల రాజంపేటకు చెందిన పాఠశాల బస్సు ఢీ కొనడం జరిగింది. నిన్నటికి నిన్న ప్రొద్దుటూరు పట్టణంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల పాఠశాల బస్సు రోడ్డుపై వెళ్తున్న ఒక వ్యక్తిని ఢీ కొనడం జరిగింది. దీంతో ఆ వ్యక్తి నుండి శ్రీవరంగా రక్తస్రావం కావడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించడం జరిగింది, ఇప్పటివరకు కూడా పూర్తిస్థాయిలో శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఎక్కడే గాని అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేరు, ఒక అపార్ట్మెంట్లో పాఠశాల నిర్వహిస్తూ ఆ పాఠశాలకు సంబంధించిన ఆట స్థలం ఎక్కడ ఉందో కూడా తెలియనటువంటి పరిస్థితి శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదవాలంటే కచ్చితంగా విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, టై, బెల్టు, యూనిఫామ్, ఈ విధంగా అనేక సామాగ్రి ఆ పాఠశాలలోనే కొనాల అని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వేలకు వేల రూపాయలు నిలువు దోపిడీ చేస్తా ఉన్నా కూడా స్థానికంగా ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు మటుకు మాకు ఏం సంబంధం అనే విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. కావున శ్రీ చైతన్య విద్యాసంస్థలపై పూర్తిస్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు, ఆర్ ఎస్ యు నాయకులు కిరణ్, సంతోష్, ప్రణయ్, శివ, సుకుమార్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు నైతిక విలువలు కల్గిఉండాలి

### మానవత స్వచ్ఛంద సేవా సంస్థ



పులివెందుల, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగడూరు విద్యార్థులకు మానవతా సేవా సంస్థ వారు సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రిటైర్డ్ లెక్చరర్, మానవత సెక్రటరీ గంగిరెడ్డి ఈసీ మెంబర్ రాజేశ్వర్ రెడ్డి మానవతా చైర్మన్ కొండారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబు రెడ్డి గారు మానవతా విలువలు మరియు విద్యార్థులు నైతిక విలువలు గూర్చి వివరించారు. నైతిక విలువలు అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలైన విద్యార్థులకు మానవతా మెమెంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి : ఎస్.ఐ ప్రవీణ్ కుమార్



వేముల మేజర్‌న్యూస్: వాహన దారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వేముల మండలం ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం సాయంకాలం వేముల మండలం లోని స్థానిక కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన కృపనగర్ వద్ద వేముల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ తన సిబ్బంది తో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మోటార్ వాహన చట్టలను అతిక్రమించి వహనాలు నడపరాదు అని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించలని తెలిపారు. వాహనాలకు సంబంధిత పత్రాలను మరియు డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీ చేసి రూల్స్ కు విరుద్ధంగా ఉన్నటువంటి వాహనాలకు,డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహన చోదకులకి చలానాలను విధించారు,మైనర్లకు వాహనాలను తల్లి దండ్రులు ఇవ్వవద్దని,చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని,అలాంటి వాటినీ సమర్థించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ద్విచక్రవా హనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు తప్పని సరిగా వాహనాలలో ఉంచుకోవాలని,ద్విచక్ర వాహ నాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్.ఐ తో పాటు సంబంధిత పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు – ఆరోగ్యశ్రీ పథకం యధాతథంగా కొనసాగించాలి

### వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ప్రజా ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, నెట్‌వర్క్ ఆస్పత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించడంలో ఉదాసీనంగా వ్యవహరించడం తగదని పోరుమామిళ్లలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. పేద ప్రజలు అనారోగ్యం పాలైతే మానవతా దృక్పథంతో ఆదుకోవాలే తప్ప ట్రస్ట్ మోడల్‌లో ఉన్న ఆరోగ్యశ్రీని హైబ్రిడ్ మోడల్ లోకి మార్చడం తగదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవని లాంటి పథకం ఆరోగ్యశ్రీ అని అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యం కోసం అప్పుల పాలవుతున్న పేదలను ఆదుకునేందుకు తెచ్చిన ఒక గొప్ప పథకం అని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఒక సంక్షేమ పథకంగా చూడలేం. దివంగత వైఎస్సార్ మానవత్వంతో రూపొందించిన ఆ కార్యక్రమాన్ని ఆయన తనయుడు వైఎస్ జగన్ మరింత ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. 2019లో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యే నాటికి ఆరోగ్యశ్రీలో కేవలం 1,059 ప్రొసీజర్లనే అనుమతించారు. కానీ, జగన్ ఆరోగ్యశ్రీ ప్రొసీజర్లను 3257కు పెంచారు. 919 నెట్‌వర్క్ ఆస్పత్రులను 2300కు పెంచారు. రూ.1000 ఖర్చు దాటిన ప్రతి వైద్యాన్ని ఈ పథకంలో చేర్చారు. పథకంలో కవరేజ్‌ను రూ.25 లక్షల వరకు పెంచారన్నారు. రాష్ట్రంలోని దాదాపు 1.5 కోట్ల కుటుంబాల్లో 95 శాతం ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చాయి. ఇవన్నీ ఆరోగ్యశ్రీలో జగన్ తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు అన్నారు. కోవిడ్‌ను కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చి దానికి సంబంధించి దాదాపు 10 ప్రొసీజర్లను పథకంలో అనుమతించిన గొప్ప మనసు గల నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. 2019లో చంద్రబాబు దిగిపోతూ, ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ.632 కోట్లు బకాయి పెట్టిపోతే ఆ మొత్తం కూడా వైయస్సార్‌సీపీ ప్రభుత్వమే చెల్లించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఆ రోగ్యశ్రీ నిర్వీర్యం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఏకంగా రూ.3 వేల కో ట్లు బకాయి పెట్టడంతో, అవన్నీ వైద్యాన్ని నిలిపేశాయి. మరోవైపు హైబ్రిడ్ విధానంలో పథకాన్ని అమలు చేస్తామంటూ, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే పని మొదలు పెట్టారు. ఇది నిరుపేద రోగులకు శాపంగా మారనుంది అని తెలిపారు.



హైబ్రిడ్ మోడల్‌తో ప్రజలకు నష్టం అని పేర్కొన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 95 శాతం కుటుంబాలు ఆరోగ్యశ్రీ పథకం కిందికి రాగా, దాదాపు 90 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ ట్రస్టు మోడల్ కింద సేవలందించడం జరిగింది. కాగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి పథకాన్ని అప్పగించాలని చూడటం అత్యంత దుర్మార్గం అని దుయ్యబట్టారు. గతంలో మహారాష్ట్ర, కేరళలో ఇలాగే హైబ్రిడ్ మోడల్‌ను ప్రయత్నించి విఫలం కావడంతో మళ్లీ ట్రస్టు మోడల్‌లోకి వచ్చిన ఉదాహరణలుంటే.. వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోకుండా ప్రభుత్వం ఆ విధానం అమలు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని సమీక్షించి ఆరోగ్యశ్రీలో హైబ్రిడ్ విధానానికి స్వస్తి చెప్పి, ట్రస్టు మోడల్‌నే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇలాగే ఉదాసీనంగా వ్యవహరిస్తే ప్రజల పక్షాన వైయస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని ఎమ్మెల్సీ హెచ్చరించారు.

# ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌లో పలువురు కార్మికులు చేరిక




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆర్టీపీపి స్టేజ్ 4 యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ గత 8 సంవత్సరాలుగా నిర్మాణము నుంచి నిర్వహణలో పనిచేస్తు చాలీచాలని జీతాలతో చాలా దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్న కార్మికులు గతంలో ఏ యూనియన్ లో లేకుండా రాజకీయ పార్టీల నాయకులు అన్నదండలతో చేరి వారి చెప్పినట్టు ఉంటూ వారి నుండి బయటికి రాలేక కనీస వేతనాలు నోచుకోకుండా చాలా ఇబ్బందులు గురవుతున్న ఈ నేపథ్యంలో గత సంఘటన ఆధారంగా ఏఐటీయూసీ అండగా నిలిచిందని యూనియన్ పై నమ్మకంతో 2025 జనవరి 8వ తారీఖున మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలకు యూనియన్ లో 63 మంది చేరారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య. కార్మికులకు కండువా వేసి ఆహ్వానం పలికారు సభ్యత్వం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంట్రాక్ట్ లేబర్ వింగ్ జెన్ కో రాష్ట్ర కార్యదర్శి నారుబోయినరాము, ప్రాంతీయ కార్యదర్శి సాంబశివారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ శివన్న వైస్ ప్రెసిడెంట్ దస్తగిరి పాల్గొన్నారు

# ప్రతి పంటకు కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి




కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని సంబటూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరస్వతి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు మరియు ఈ కేవైసీ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి మరియు సుడోమోనోస్ ఉపయోగాలను రైతులకు తెలియజేశారు. పంట సాగు పెట్టుబడిని తగ్గించుకోనుటకు మరియు ఆరోగ్యవంతమైన పంట పండించుటకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు జబిరుద్దీన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రోజా, గంగాదేవి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చక్రాయపేట రైతులకు వ్యవసాయ అధికారి విజ్ఞప్తి



చక్రాయపేట మేజర్‌న్యూస్: మండలంలో ఉన్నటువంటి మారెళ్ల మడక రైతు సేవా కేంద్రంలో 400 బస్తాల యూరియా అందుబాటులో ఉందని మండల పరిదిలో ఉన్నటువంటి రైతులు వరి సాగు చేయాలని అనుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నవంత్ బాబు తెలిపారు.

## 13 నుంచి శిల్పారామం - డా.వై.యస్.ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో సంక్రాంతి సంబరాలు



పులివెందుల, మేజర్‌న్యూస్: ఈ నెల 13 నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని శిల్పారామం పరిపాలన అధికారి బి. సుధాకర్ తెలిపారు. బుధవారం స్థానిక ఉలిమెల్ల లేక్‌లో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 13,14,15 తేదీలలో ఈ కార్యక్రమాలు ఉంటాయని, ప్రముఖ డ్యాన్స్ మాస్టర్లచే ఆకర్షనీయమైన నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13న భోగి మంటలు మరియు సాయంత్రం 5.30 నుంచి 8.00 గంటల వరకు డాక్టర్ మనోహర్, మనూస్ డ్యాన్స్ అకాడమీ, బెంగళూర్, కదిరి వారి చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు. 14న యన్. విజయశాంతి, సిఎం అవార్డు గ్రహీత, కూచిపూడి గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్, ముద్ర డ్యాన్స్ స్కూల్, కడప వారి చిన్నరులచే సాంస్కృతిక కార్యక్రమాలు. 15న రాజేశ్ బాబు, కళా తరంగిణి సంస్థ, బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా వారి చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు పులివెందుల పట్టణ, పరిసర గ్రామీణ ప్రజలు ఈ సంక్రాంతి సంబరాలలో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఈ వెంకటసుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బారావు, వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు



వేంపల్లి, మేజర్‌న్యూస్ : ముందస్తు సంక్రాంతి ఉత్సవాలలో భాగంగ శ్రీ చైతన్య హై స్కూల్ లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను చాటిచెప్పారు. పాఠశాల ఆవరణం రంగురంగుల ముగ్గులతో కళాత్మకంగా అలంకరించబడింది. సంప్రదాయ ముగ్గులతో పాటు, ఆధునిక శైలిలో రూపొందించిన డిజైన్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి ముగ్గులో విద్యార్థుల పరిశ్రమ, కళాత్మకత స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి విద్యార్థుల కళా నైపుణ్యాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వారి సాంస్కృతిక అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్లు బి. చెతన్ రెడ్డి మరియు బి. చైతన్య రెడ్డి కూడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు.

# కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత ఇస్తున్నది గోరంత

బాబు,జగన్,పవన్ బిజెపి చేతిలో కీలుబొమ్మలు.
కాంగ్రెస్‌తోనే స్వర్ణాంధ్ర సాధ్యం - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత,ఇస్తున్నది గోరంత అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. ఇంధన, రైల్వే,రోడ్లు, ఔషధ,పారిశ్రామిక రంగాలకు సంబంధించిన 2 లక్షల కోట్ల రూపాయల వివిధ ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి మోడీ గారు ఈ రోజు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయడం సంతోషమని అదే సమయం లో రాష్ట్రానికి చట్టపరంగా,హక్కుగా రావలసిన అనేక ప్రాజెక్టులకు మోడీ ప్రభుత్వం మోకాలు అడ్డడం శోచనీయమని అన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా సంజీవిని.ఇది రాష్ట్ర హక్కు.5 సంవత్సరాలు కాదు, 10 సంవత్సరాలు అమలు చేస్తామని తిరుపతిలో వేంకటేశ్వర స్వామి సాక్షిగా చెప్పి మోడీ గారు మాట తప్పడం దురదృష్టకరమన్నారు. విభజన చట్టంలో సెక్షన్ 46,సబ్ సెక్షన్ 3 ప్రకారం రాయలసీమ కు,ఉత్తరాంధ్రకు ఇవ్వాల్సిన బుందేల్ ఖన్డ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వకపోవడం గర్హనీయం అన్నారు.కడప జిల్లాలో ఉక్కు కర్మాగార నిర్మాణం ఊసే లేదు. దుగారాజ పట్నం ఓడ రేవు అడ్రసే లేదని విభజన చట్టం లో సెక్షన్ 90 ప్రకారం జాతీయ ప్రాజెక్టు అయిన పొలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా పూర్తి చేసి రాష్ట్ర రైతాంగానికి అంకితం చేయాలన్నారు.10 ఏళ్లు అయినా అతీగతీ లేదనీ విభజన చట్టంలో సెక్షన్ 94 ప్రకారం రాజధానిలో రాజ్ భవన్, హైకోర్టు, సచివాలయం, శాసన సభ, శాసన మండలి భవనాలు,మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలాన్నారు. అలా కాకుండా అప్పు తెచ్చుకోమని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడం సిగ్గుచేటన్నారు.విభజన చట్టం లో సెక్షన్ 85 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల్లోపల కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలనీ 10 ఏళ్లు అయినా ఇంకా తెలంగాణాలోనే వుండడం బాధాకరమన్నారు.విభజన చట్టంలో 9,10వ షెడ్యూల్ క్రింద వున్న వందలాది సంస్థలు 10 ఏళ్లు అయినా ఇంకా ఆంధ్ర ప్రదేశ్‌కు రాకపోవడం శోచనీయమన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవానికి, ఆత్మాభిమానానికి ప్రతీక అయిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేయాలనుకోవడం అత్యంత దురదృష్టకరమని అత్యంత లాభదాయకమైన లైన్ ను దక్షిణ కోస్తా రైల్వే జోన్ నుండి వేరు చేయడం శోచనీయమన్నారు.ఈ విధంగా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపి నీ,ఆ పార్టీతో అంటకాగుతున్న టిడిపి,జనసేన,వైకాపాల ను రాష్ట్ర ప్రజలు నమ్మరు గాక నమ్మరన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు గారు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు మరియు వంటల పోటీలు నిర్వహించారు. ఇందులో దాదాపు 100 మంది పాల్గొన్నారు. పబ్బతి టెక్స్ టైల్స్ మరియు కె.వి.ఆర్. ఫ్యామిలీ రెస్టారెంట్ వారు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల కొరకు ఆర్థిక సహాయం చేశారు. సందిగ్ధ ఫిల్మ్ మేకర్స్ హరి మరియు వారి సిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించారు. ఈ పోటీలకు డా. ఎమ్.శరణ్యరెడ్డి గారు( శరణ్య హాస్పిటల్, పార్నపల్లె రోడ్డు, పులివెందుల) జడ్జిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్. ఎల్. సుధీర, పి.ఆర్.ఒ. డా.సి.బాలనారాయణ, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్. డా.కె.విజయ లక్ష్మి,డా. శ్రీనీత, డా.రాధిక, డా, రమీజా,వాణి, హేమలత, లిఖిత, ప్రశాంతి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి ఎన్ఎస్ఎస్ యూనిట్-11 విద్యార్థుల స్వచ్ఛత కార్యక్రమం



చక్రాయపేట, మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ లోని ఎన్ఎస్ఎస్ యూనిట్-11 వాలంటీర్స్ దత్తత తీసుకున్న గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చక్రాయపేట మండలంలోని కొండవాండ్ల పల్లెలో ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవడం వలన కలిగే లాభా, నష్టాలను గురించి గ్రామ ప్రజలకు క్లుప్తంగా వివరించారు .అలాగే స్వచ్ఛభారత్ లో భాగంగా గ్రామంలోని మురికి కాలువలను వీధులను శుభ్రం చేశారు. గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో ఆడపిల్లలు చదువుకోవడం వల్ల ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వారికి అర్థమయ్యేలా వివరించారు ఇంటర్మీడియట్ తర్వాత ఎంట్రన్స్ పరీక్షలకు ఎలా రాయాలి వాటికి ఎలా సంసిద్ధం అవ్వాలి అనే దాని గురించి క్లుప్తంగా వివరించారు అలాగే గురుకులాలలో విద్యార్థులకు ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్ -11 వాలంటీర్స్ ను ప్రోగ్రామ్ ఆఫీసర్ గోవర్ధన్, డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి పెనుగొండ రవికుమార్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి అభినందించారు

## అన్నవరం పంచాయతీ కార్యదర్శికి అదనంగా మాడూరు బాధ్యతలు



చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు మండలము అన్నవరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న జి. శ్రీనివాసులును మడూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. అదనపు బాధ్యతలు తీసుకున్న జి.శ్రీనివాసులును మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అన్నారం సుధాకర్ రెడ్డి కలిసి మాదూరు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున అన్ని సహాయ సహకారాలు అందేలా చూడాలని కోరారు. అనంతరం పంచాయతి కార్యదర్శిని మరియు చాపాడు మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డిని మాడూరు గ్రామ ప్రజలు శాలువా కప్పి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడూరు గ్రామ నాయకులు చల్లా గంగన్న, సానేపల్లె సుబ్బారెడ్డి, కిరణ్, రవీంద్ర మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌మెన్‌ను పరామర్శించిన జెడ్పీటీసీ శివ ప్రసాద్ రెడ్డి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: మండల పరిది లోని గంగారాపు వాండ్ల పల్లె లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ లైన్‌మెన్ నరసింహ రెడ్డి విద్యుత్ స్తంభాలకు వీది లైట్లు అమరస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయాలు అవ్వగా కడప రిమ్స్‌కు వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న నరసింహారెడ్డిని వారి కుటుంబ సభ్యులను చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## ఐదవ రోజు జాతీయ సేవా పధకం కార్యక్రమం



పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు బుధవారం అనగా 08 జనవరి న గ్రామంలో "వైద్య శిభిరం" నిర్వహించారు అనంతరం "పార్ధినియం – వయ్యారి భామ కలుపు మొక్క నియంత్రణ పై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్. పవన్ కుమార్ రెడ్డి, సచివాలయం ఏ.ఎన్.ఎమ్ శైలజ, ఏ.ఎన్.ఎమ్ లక్ష్మి దేవి, ఆశా వర్కర్ మహాలక్ష్మి విచ్చేసారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు కొన్ని రక్త పరీక్ష, బి.పి పరీక్షలు, షుగర్ పరీక్షలు చేసారు. గ్రామస్థులకు విటమిన్, కాల్షియమ్ , షుగర్, నరాల బలహీనత, ఆస్తమా, గ్యాస్ట్రిక్, డయాబెటిస్, జ్వరానికి, నొప్పులకు, వాపులకు, స్కిన్ ఎలర్జీ, బలానికి వంటి సమస్యలకు మాత్రలు ఉచితంగా పంపిణి చేసారు. అనంతరం 'పార్ధినియం – వయ్యారి భామ కలుపు మొక్క నియంత్రణ' పై జరిగిన అవగాహన ర్యాలీలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పధకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, ఎన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమేష్

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఎన్ సి డి మరియు ఆర్ బి ఎస్ కె ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఏఎన్ఎం మరియు ఎం ఎల్ హెచ్ పి లకు ఈ కార్యక్రమానికి సంబందించి అవగాహనా మరియు రివ్యూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పాఠశాలకు వెళ్లి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు మరియు 18సంవత్సరం పై వారికి నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ పైన పరీక్షలు చేయాలనీ ఆదేచించారు ఈ కార్యక్రమం నకు జిల్లా టీం నుండి నవీన్ కుమార్, రాము మరియు వైద్యులు మేరి థెరిసా, కరిష్మా ఆరోగ్య విద్యాధికారులు సాదు వెంకటేశ్వర్లు రఘూరామ్ నిర్మల, సరస్వతి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్స్ లో ప్రతిభ చాటిన ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి విద్యార్థులు

డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



వేంపల్లి మేజర్‌న్యూస్: గత మూడు రోజులుగా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి ప్రాంగణంలోని కంప్యూటర్స్ ల్యాబ్ లో నిర్వహిస్తున్న ప్లేస్మెంట్స్ లో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు . పలు కంపెనీలు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో నిర్వహించిన ప్లేస్మెంట్స్‌లలో 30 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇందులో వైయు పిపిటివి కంపెనీలో 5.5 లక్షలు ఏడాదికి జీతం ఉండగా ఎవరెస్ట్ ఇంజనీరింగ్ కంపెనీలో 7 లక్షలు ,వే టు న్యూస్ లో 6 లక్షల జీతాలతో 30 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ట్రీపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త తెలిపారు. ప్లేస్మెంట్స్‌లో కొలువులు పొందిన విద్యార్థులను ట్రీపుల్ ఐటీ పరిపాలన అధికారి పెనుకొండ రవికుమార్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ కె వినోద్, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుందర్‌లు విద్యార్థులను అభినందించారు.

## జీవో 129 ప్రకారం వేతనాలు ఇవ్వాలి : ఏఐటియుసి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కార్మికులకు 167 జీవోను రద్దు చేసి 129 జియో ప్రకారం వేతనాలు ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి కి ఏఐటియుసి నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ జీవో నెంబర్ 129 ప్రకారం వేతనాలు ఇవ్వాలని సి ఈ కి తెలిపామని, ఉన్నతాధికారులకు తమ వినతిపత్రాన్ని అందజేయాల్సిందిగా కోరినట్టు తెలిపారు. అందుకు ఆయన స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేస్తామని చెప్పారని తెలిపారు. ఏజీసీ ఎలక్ట్రిసిటీ స్టాప్ హార్డ్ వర్కర్స్ యూనియన్ కాంటాక్ట్ లెబర్ జెన్కో రాష్ట్ర కార్యదర్శి నారుబోయిన రాము, ప్రాంతీయ దీక్ష కార్యదర్శులు వెన్నపూస సాంబశివరెడ్డి, నందం రాజేష్ దంతం దస్తగిరి మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అధునాతన పరిశోధన చేసిన హేమలత కు వైవీయూ డాక్టరేట్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పర్యావరణ సహిత మానవ శరీరంలో ఔషధ సంఫరా, గాయాలను త్వరితగతిన నయం చేయడానికి నానోడ్రగ్ కనుగొన్న రసాయన శాస్త్ర శాఖ స్కాలర్ డి. హేమలతకు యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు కె.ఎస్.వి. కృష్ణారావు పర్యవేక్షణలో " సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పాలి శాఖరాయిడ్ బేస్డ్ హైడ్రోజెన్స్ ఫర్ కంట్రోల్ రిలీజ్ ఆఫ్ కీమోథెరపీ ఏజెంట్స్ అండ్ యాంటీ మైక్రోబియన్ అప్లికేషన్" అనే అంశంపై పరిశోధన చేసిన సిద్ధాంత గ్రంథం విశ్వవిద్యాలయానికి సమర్పించారు. డి. హేమలత కు డాక్టరేట్ సర్టిఫికెట్ ను వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కె.ఎస్.వి. కృష్ణారావు జారీ చేశారు. ఈమె చేసిన సిద్ధాంత అంశంపై పలు ప్రఖ్యాత అంతర్జాతీయ పబ్లికేషన్స్ ఎల్సి వేర్, అమెరికన్ కెమికల్ సొసైటీ, స్ప్రింజర్ వంటి జర్నల్స్ లో పరిశోధనా పత్రాలు, బుక్ చాప్టర్స్ ప్రచురింపబడినవి. వైవీయూ రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ అందుకున్న డి.హేమలతను పరిశోధన గైడ్ డాక్టర్ కె ఎస్ వి కృష్ణారావును ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి పద్మ , ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి, రసాయన శాస్త్ర అధ్యాపకులు పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం, యువజన క్రీడ మంత్రిత్వ శాఖ నెహ్రూ కేంద్రం కడప శాఖ, అమ్మ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసాయి. ఈ వాలీబాల్ టోర్నమెంట్ నందు వివిధ మండలాల నుంచి 12 టీములు పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేధావిద్య సంస్థల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు, భారతీయ జనతా పార్టీ మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచునూరు సుబ్బారాయుడు, ఎస్ఎల్ఆర్ హాస్పిటల్ అధినేత మూలే రామ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మెడల్ ట్రోఫీని అందించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లోనే విజేతలకు నెల 13న జరిగే జిల్లా స్థాయిలో పాల్గొనటకు ప్రవేశం ఉందని నెహ్రూ కేంద్ర యువ అధికారి మణికంఠ తెలిపారు తెలిపారు.

## స్థానికేతరుల భూములను రద్దు చేయాలి : సీపీఎం



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని సావిశెట్టిపల్లి గ్రామంలోని నిర్వహించిన రెవెన్యూ సదస్సులో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, సిపిఎం మండల కార్యదర్శి యంబడి పోలయ్య ఆధ్వర్యంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు వందల ఎకరాల ప్రభుత్వ పట్టా భూములను నకిలీ పత్రాలతో ఆక్రమించారని వారిపై చర్యలు తీసుకొని ఆ భూములను రద్దు చేయాలని తాసిల్దార్ వెంకటసుబ్బయ్యకు వినతి పత్రం అందించారు.. గతంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు కబ్జా జరిగిన వివరాలను అందించామని మండల స్థాయి అధికారులకు విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ మండల స్థాయి అధికారులు మాత్రం నీరు గారు వస్తున్నారని వారు ఆరోపించారు.. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు సాగు చేస్తున్న భూములను అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేశారని వాడికి తొలగించి సాగు చేస్తున్న వారి పేర్లపై నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.. వెంటనే చర్యలు చేపట్టకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారి హెచ్చరించారు.

## కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే :పుత్తా చైతన్య రెడ్డి

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: సంక్రాంతి శుభ సందర్భంగా కడప జిల్లా పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి,సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం నాడు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి గోడ పత్రికలను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాకించారు,అనంతరం గోడపత్రికలకు ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ దిన్నెపాటి వికాస్ స్కూల్ అధినేత బసిరెడ్డిని అభినందించారు,ఈ కార్యక్రమంలో జిల్లా దేవాలయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్,ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు మరియు పెండ్లి మరి మండల నాయకులు ఎస్పీ గంగిరెడ్డి, పొలతల దేవస్థానం మాజీ చైర్మన్ విశ్వనాథ రెడ్డి,సురేష్ రెడ్డి, సుబ్బారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# వై.వి.యు ఏడాది పీజీ ప్రవేశాలకు దరఖాస్తులు

## యోగి వేమన యూనివర్సిటీ ఆచార్య కృష్ణారెడ్డి

కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు లెటరల్ ఎంట్రీ విధానంలో ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వైస్ చాన్సిలర్ ఆచార్య కె. కృష్ణారెడ్డి వెల్లడించారు. జాతీయ విద్యా విధానం-2020 అమలులో భాగంగా నూతనంగా ఏడాది పీజీ కోర్సు (2024-25 విద్యా సంవత్సరం) నోటిఫికేషన్ సందర్భంగా ఆయన తన ఛాంబర్ లో ఇంచార్జ్ రిజిస్ట్రార్ , ప్రిన్సిపల్ ఆచార్య ఏజీ దాము, డీన్ లు ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య వై సుబ్బరాయుడు, సి డి సి డీన్ ఆచార్య రఘు బాబు, ప్రవేశాల సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ తో కలిసి తన చాంబర్లో భేటీ అయ్యారు. నోటిఫికేషన్ సంబంధించి వారితో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని అఫిలియేషన్ కలిగిన అనుబంధ కళాశాలలో పీజీ కోర్సులకు అనుమతి ఇచ్చామన్నారు. హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, కామర్స్ , సైకాలజీ, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు ఉంటాయన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులు కోసం వైవియూ.ఇడియు.ఇన్.ను సంప్రదించాలని సూచించారు. వెబ్‌సైట్‌లో విశ్వవిద్యాలయంలో లభించే కోర్సులు, సీట్లు సంబంధిత నిబంధన గల బ్రోచర్ ఉంటుందన్నారు. 21వ తేదీన విశ్వవిద్యాలయ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ లో ప్రవేశాల కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# ప్రతి నెల రైతులకు పదివేల రూపాయల ఆదాయం: ఆనంద్ నాయక్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న వెలుగు కార్యాలయంలో చిలమకూరు గ్రామ రైతులతో అధికారులు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎపిడి ఆనంద నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుకు ప్రతినెల రూ.10 వేలు ఆదాయం రావాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తుం దని తెలిపారు. పిఎంఈజిపి పథకం ద్వారా చాపల పెంపకం కొరకు 90 శాతం నుంచి 95 శాతం రుణాలు బ్యాంకుల నుంచి పొందవచ్చని తెలిపారు. ఈ రుణంలో ప్రభుత్వము 35 శాతం సబ్సిడీని, ఓసి పురుషులకు 25 శాతం సబ్సిడీని ఇస్తుందని తెలిపారు. లబ్ధిదారులకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి, అందులో బోరు, విద్యుత్ ఉండాలన్నారు. రైతులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. డిపిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని చిలుమూరు గ్రామం నాబార్డ్ (వ్యవసాయం గ్రామీణ అభివృద్ధి కోసం నేషనల్ బ్యాంక్) లో ఎంపిక అయిందని తెలిపారు. ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖల సమన్వయంతో రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఉదయ్ ఆక్వా మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, ఈ కార్యక్రమంలో ఏపిఎం జగదీశ్వరి, ఏవో శ్రీకాంత్ రెడ్డి, ఎఫ్ఈఓ ఓబిలు, చిలమకూరు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ద్విచక్ర వాహనాల దొంగ రిమాండ్ కు తరలింపు

## సీఐ షేక్ రోషన్

కమలాపురం, మేజర్‌న్యూస్ : అంతర్ జిల్లాల స్థాయిలో బైకులు దొంగతనం చేస్తున్న యువకుడిని అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నామని సీఐ రోషన్ తెలిపారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు సహకారంతో సిఐ రోషన్ ఎస్సై ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కమలాపురం కాజీపేట ప్రధాన రహదారిలో పాగేరు వంక వద్ద ఒంటిగంట సమయంలో పోలీసుల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో ద్విచక్ర వాహనంలో యువకుడు ఉండడం గుర్తించారని విచారించగా అతను ద్విచక్ర వాహనాల దొంగతనం చేసినట్లు గుర్తించామన్నారు. ఖాజీపేట మండలం పుడుమల దీన్నే గ్రామానికి చెందిన భరత్ కుమార్ ఇతర జిల్లాలలో కూడా బైకులు దొంగతనం చేస్తున్నట్లు తెలిసిందన్నారు అయితే బుధవారం తాను దొంగలించిన బైకును కమలాపురం ప్రాంతంలో విక్రయించేందుకు వచ్చినట్లు తెలిసింది అన్నారు. అతని దగ్గర నుండి మూడు బైకులు స్వాధీనం చేసుకున్నామన్నారు అయితే అరెస్ట్ కాబడిన ముద్దాయి చిన్నప్పటి నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి డబ్బుల కోసం బైక్ దొంగతనాలకు పాల్పడుతూ దొంగలించిన బైక్లను అమ్మకుంటూ ఉండేవాడు అన్నారు ముద్దాయి దగ్గర నుండి పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అయితే ముద్దాయి పై ఇంతకుముందే ఖాజీపేట పోలీస్ స్టేషన్ జమ్మలమడుగు. కమలాపురం పోలీస్ స్టేషన్. తాడిపత్రి అర్బన్ పోలీస్ స్టేషన్. రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ నందు కేసులు ఉన్నాయని తెలిపారు ఈ దొంగను అరెస్ట్ చేయడంలో సహకరించిన పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు ద్విచక్ర వాహనాల దొంగ భరత్ కుమార్ పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీడీవో కార్యాలయంలో సూర్య నేటి దిన పత్రిక క్యాలండర్ ఆవిష్కరించిన ఎంపీడీవో మహబూబ్ బీ



కలసపాడు, మేజర్‌న్యూస్: అనతి కాలంలోనే సూర్య నేటి దిన పత్రిక ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ మారుమూల ప్రాంతాల్లో కూడా తెల్లవారే సరికి పత్రిక సరఫరా చేస్తూ సూర్య నేటి దినపత్రిక యాజమాన్యం చేస్తున్న కృషి మరువలేనిదని ఎంపీడీవో మహబూబ్ బి పేర్కొన్నారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సూర్య నేటి దిన పత్రిక యాజమాన్య క్యాలెండర్ ను ఎంపీడీవో ఆవిష్కరించారు అనంతరం. ఎంపీడీవో , మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్లపత్రికలు ఎంతో వ్యయ ప్రయాసలతో గ్రామీణ ప్రాంత సమస్యలను గుర్తించి సమాజానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేస్తున్న పత్రిక యాజమాన్యానికి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది ఈ సి టి ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు టిడిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వద్దే పోగు సత్యం మండల టిడిపి కార్యదర్శి జంపారపు సుధాకర్ ఓసూరి బాబు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి చెరువు తూములో రాళ్లు వేసిన దుండగులు

## వరి పంటకు సాగునీటి కష్టాలు

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి చెంద్రాయిని చెరువు తూములో మంగళవారం రాత్రి కొందరు దుండగులు రాళ్లు, కంపలు వేసి సాగునీరు విడుదల కాకుండా చేశారు. ఈ చెరువు నిండిపోవడంతో ఆయకట్టులోని 200 ఎకరాల సాగు భూమిలో వరి పంటలు వేసుకోవడానికి నార్లు తో పాటు వరినాట్లు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో సాగునీరు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంది. ఈ విషయమై బుధవారం చెరువు సంఘం అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ మౌలాలీ, సిద్ధమల్ రెడ్డిలు తూమును పరిశీలించి ఆయకట్టు రైతుల సాగునీటి కష్టాలను గుర్తించి చెరువు తూములోని రాళ్లను, కంపలను తొలగించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. అయితే చెరువు తూము సమస్య తరచూ ఏర్పడుతోందని దీనికి శాశ్వత పరిష్కారానికి ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన అన్నమయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చెరువు తూములో రాళ్లు, కంపలు వేసిన దుండగులు పై మందస్తుగా పోలీసు ఫిర్యాదు ఇవ్వనున్నట్లు విలేకరులకు తెలిపారు.



# వెల్లాల ఆలయానికి రూ15.80 లక్షల ఆదాయం



రాజుపాళెం,మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన హుండీ లెక్కింపు, పోగు చేసి నిల్వ ఉంచిన తల నీలాల ద్వారా రూ 15,80,960 లక్షలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో కెవి రమణ తెలిపారు పది నెలల కాలానికి సంబంధించిన హుండీ లెక్కింపు బుధవారం ధ్యాన మందిరంలో నిర్వహించామన్నారు హుండీ ద్వారారూ13,15,960 లక్షలు పోగుచేసి నిల్వ ఉంచిన తలనీలాలకు రూ2,65,000 లక్షలు వచ్చిందన్నారు భక్తులు సమర్పించే తలనీలాలు ఏడాది పాటుపోగు చేసుకునేందుకు నిర్వహించిన వేలంపాటకు సరైన ధర రాకపోవడంతో వాయిదా వేశామన్నారు టెంకాయలు పూజ సామాగ్రి అంగడి నిర్వహణ,కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు నిర్వహించిన వేలంపాటకు సరైన ధర రాలేదు అన్నారు ఈ మూడు వేలంపాటలను వాయిదా వేయడం జరిగిందన్నారు ఈ వేలం పాటలో ప్రొద్దుటూరుడివిజన్ దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ ఏ. కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి జి.ఎల్. లక్ష్మీనారాయణ రెడ్డి దుద్దేలసుబ్బిరెడ్డి యన్నం భూపాల్ రెడ్డి ఆలయసీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి

చాపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పల్లవోలు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు(59) మద్యం సేవించి ఇంటి ఎదురుగా ఉన్న అరుగుపై నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు పక్కనున్న మురుగు కాల్వలో పడి మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మురుగు కాలువలో పడిన వెంకటేశ్వర్లును బయటకు తీసి సీపీఆర్ చేసినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. అయనకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు,



# ప్రభావంతంగా వైవీయూలో స్వయంప్లస్ శిక్షణ

## వై.వి.యు. వీసీ ఆచార్య కె. కృష్ణారెడ్డి



కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : స్వయంప్లస్ ద్వారా విద్యార్థులకు విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి "స్వయం ప్లస్" అమలు తీరుతెన్నులపై రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం గురించి, ఇక్కడ అమలు చేస్తున్న కోర్సుల గురించి వీసీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి నివేదించారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు పరిశ్రమల్లో అవకాశాలు కల్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్స్ ఇన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ లో విద్యార్థులు హైదరాబాద్ స్కిల్ డిజైర్ టెక్నాలజీ ద్వారా శిక్షణ పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రయోజనార్థం తాజాగా హైదరాబాద్ ఇన్నవేటివ్ సైబర్ టెక్ సంస్థతో ఎంఓయు కుదుర్చుకున్నామన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులు ఉమామహేశ్వరి, దక్షిణామూర్తి, చెన్నై ఐఐటి నిపుణులు సారధి, అశోకులు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థుల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ విద్య ఉద్యోగ అవకాశాలపై చెన్నై ఐఐటి సంస్థతో భేటీ కానున్నారని తెలిపారు. మనం మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని విశ్వవిద్యాలయాలు ఓకే మాసంలో విద్యార్థుల శిక్షణలు ప్రారంభించాలని సూచించారు. యోగివేమన విశ్వవిద్యాలయం స్వయంప్లస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.పి.వెంకటరమణ, జర్నలిజం అధ్యాపకులు డాక్టర్ టి. సురేష్ బాబు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి విద్యార్థులకు ఎస్టీయు స్టడీ మెటీరియల్ పంపిణీ



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలంలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్టీయు రూపొందించిన స్టడీ మెటీరియల్ చాలా ఉపయోగకరమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఎగువరామాపురం, కలసపాడు బాలురు మరియు బాలికలు, కెజిబివి, శంఖవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల యందలి సుమారు 200 మంది పదవ తరగతి విద్యార్థులకు రాజుపాలెం పాఠశాల ఉపాధ్యాయుడు కె.వెంకటసుబ్బారెడ్డి దాతృత్వంతో స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదివే పదవ తరగతి విద్యార్థుల కోసం రాష్ట్రంలోనే పేరొందిన సబ్జక్టు నిపుణులచే ఎస్టీయు స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని,ఈ మెటీరియల్ అన్ని సబ్జెక్టులలో చాప్టర్ల వారీగా వెయిటేజ్ ప్రకారం ప్రశ్నలను పొందు పరుస్తూ రూపొందించడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు ఈ మెటీరియల్ చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్వీ ప్రసాద్‌లు మాట్లాడుతూ ఎస్టీయు కేవలం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోనే కాక సమాజసేవలో సైతం తనవంతు సేవలు అందిస్తుందన్నారు. మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సంబంధించిన వృత్తిపరమైన,సర్వీసు పరమైన సమస్యలు పరిష్కరించడంలో ఎల్లపుడూ అందుబాటులో ఉంటామన్నారు.

ప్రభుత్వం కూడా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో చాలా నిర్లిప్తంగా ఉందన్నారు.ఇది మంచి పద్ధతి కాదన్నారు.వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించడంతో పాటు పెండింగులో ఉన్న బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మెటీరియల్ పంపిణీ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు మెర్సీమాలిని, బ్రహ్మారెడ్డి, సలోమి, సత్య వతి, రెడ్డిజ్యోతి, క్రిష్ణానాయక్‌లు, ఎస్టీయు నాయకులు శేఖర్ బాబు, కస్తూరి శ్రీనివాసులు, కె.వి.సత్యనారాయణ, జోగారావు, బేబీసరోజ, మస్తాన్, మహబూబ్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ యూనియన్ జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ ఆధ్వర్యంలో పిజేసిఏ సమావేశం




జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : బుధవారం నాడున్యూ ఢిల్లీలోని ఎఫ్ ఎన్ పి ఓ హెడ్ , ఎన్ ఎఫ్ పి ఈ మరియు ఎఫ్ న్ పి ఓ వారి జిడిఎస్ యూనియన్‌లతోఎఫ్ ఎన్ పి ఓ జాతీయ సమావేశం నిర్వహించి పిజేసిఎన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎఫ్ఎన్‌పిఓ జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ పత్రిక ముఖ్యంగా తెలియజేశారు. పిజేసిఎ ఆధ్వర్యంలో సమావేశంలో దాదాపు అన్ని ఫెడరేషన్ల జనరల్ సెక్రటరీ లు లు మరియు జి డి ఎస్ నాయలకు సమావేశానికి హాజరు అయ్యారు. కార్యక్రమంలో ఆర్థిక డిమాండ్లతో పాటు అన్ని బర్నింగ్ సమస్యలపై వివరంగా చర్చించామని తెలిపారు సెంట్రల్ పిజేసీఐ ఎ నాయకత్వం ఏర్పాటలో భాగంగా జనార్ధన్ మజుందార్ జనరల్ సెక్రెటరీ ఎన్ఎఫ్‌పిఈ శివాజీ వాసిరెడ్డి జనరల్ సెక్రెటరీ ఎఫ్‌న్‌పిఓ జాయింట్ కన్వీనర్లుగా ఎన్నుకోవడం జరిగింది అని తెలియజేశారు. త్వరలో దేశవ్యాప్తంగా ఇంటెన్సివ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియ జేశారు. మా ఉమ్మడి ఉద్యమం, మా న్యాయబద్ధమైన డిమాండ్‌లను పరిష్కరించేందుకు అధికారులు అంగీకరించకపోతే, జెసిఎ తగిన కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. డిమాండ్ల చార్టర్ ,ఆర్గనైజ్షనల్ ప్రోగ్రాం మొదలైనవాటిని కవర్ చేసే పి జే సీఐ ఎ సర్క్యులర్ 17న పి జి వి ఏ ఆన్ లైన్ మీటింగ్ తర్వాత జారీ చేయబడుతుందనీ తెలియ జేశారు . ఆల్ ఇండియా నుండి డివిజన్ వరకు మేము పి జే సి ఎ ని ఏర్పాటు చేయడానికి సమావేశం నిర్వహించడం జరిగిందని తెలియజేసారు సంఘాలు, సంఘాలు మరియు ఫెడరేషన్‌లతో సంబంధం లేకుండా జి డి ఎస్ , పార్ట్ టైమ్, డి ఆర్ ఎం మొదలైన వాటితో సహా పోస్టల్ ఉద్యోగుల యొక్క అన్ని క్రాస్ సెక్షన్ ప్రయోజనాలను పరిరక్షించడానికి మన డిపార్ట్‌మెంట్‌ను రక్షించడానికి ముందుకు సాగడానికి ధైర్యం మరియు విశ్వాసంతో మనల్ని మనం సిద్ధం చేసుకుందాం.

# బాలికలకు వ్యాసరచన పోటీలు



కలసపాడు, మేజర్‌న్యూస్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 9, 10, ఇంటర్ చదువుతున్న బాలికలకు బుధవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో "తల్లిదండ్రుల- ప్రాముఖ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల గౌరవభావం కలిగించేందుకు, వారి ఆశయాలకు అనుగుణంగా తయారు అయ్యేందుకు ఊ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నవ సమాజ నిర్మాణం కావాలంటే బాధ్యత కలిగిన పౌరుల అవసరం తప్పనిసరి అని పేర్కొన్నారు. బాలికలకు కావాల్సిన మనో ధైర్యాన్ని ఇవ్వడానికి స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు చేపట్టామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయుడు సన శ్రీనువాసులు, సంస్థ ప్రతినిధులు పాతకోట శ్రీనివాస్ రెడ్డి, టి. వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయంలో సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు లోని వెలుగు కార్యాలయం నందు వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ గంగిపోగు వెంకటయ్య, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఒద్దెపోగు సత్యం వెలుగు సిబ్బంది మండల వెలుగు కర్యాలయం నందు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వెలుగు సిసి వెంకటయ్య మాట్లాడుతూ పల్లె నుండి పట్టణ ప్రాంతాలైన సుదూర ప్రాంతాల ప్రజలకు పత్రికను సరఫరా చేస్తూ సూర్య నేటి దినపత్రిక యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని వారి సేవలను కొనియాడారు ఈ ప్రాంతంలో సూర్య నేటి దినపత్రిక ప్రతిష్టాత్మకంగా ప్రజలకు వారి సమస్యలనుఉన్నతాధికారులు, చూసి స్పందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఇలాంటి పత్రిక ఇంకా ఎంతో అభివృద్ధి పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సూర్య నేటి దిన పత్రిక యాజమాన్యానికి,అభినందనలు తెలిపారు ఈకార్యక్రమంలో వెలుగు సిబ్బంది మేరమ్మ, సి సి విజయ కుమారి సిసి టీడీపి మండల కార్యదర్శి జంపారపు సుధాకర్ ఓసూరి బాబు సామెల్ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# 10న ఎద్దుల కొండపై వైకుంఠ దర్శనం



వేంపల్లె, మేజర్‌న్యూస్ : వేంపల్లి పాపాఘ్ని నది ఒడ్డున ఉన్న శ్రీవృషబాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన ఎద్దుల కొండపై వైకుంఠ దర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇఓ విశ్వనాథ్ రెడ్డి, టిడిపి నేత పివి రమణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారు జామున 5 గంటల నుండి తిరుప్పావైతో ఎద్దుల కొండపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారని చెప్పారు. అలాగే భక్తులకు వైకుంఠ ద్వారా సర్వ దర్శనానికి అనుమతించడం జరుగుతుందని చెప్పారు. ఎద్దులకొండపై వైకుంఠ ద్వారంతో స్వామిని దర్శనార్థం కోసం వచ్చే భక్తులకు వేంపల్లెలోని మెయిన్ బజార్ లో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు ఈకార్యక్రమంలో విరివిగా ప్రాల్గొన్ని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఎద్దుల కొండపైకి వచ్చే భక్తులకు త్రాగునీటి సౌకర్యం కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పీలేరు పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ చొరవతో నిండిన అయ్యప్ప నేని చెరువు



**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు లోని అయ్యప్పనాయన చెరువు పంచాయతీ పాలకులు గాని రైతులు గాని పట్టించుకోకపోవడంతో గత మూడు సంవత్సరాలుగా చెరువు నిండక పంటలు పండలేదు. గ్రామంలోని మురికి నీరు అంతయు చెరువులో చేరి దోమలు ఉత్పత్తి కేంద్రంగా మారింది. కార్యదర్శి గురు మోహన్ గత సంవత్సరం జూలై నెల ఒకటో తేదీన బాధ్యతలు చేపట్టారు. పది రోజులు పాటు పంచాయతీ పరిధిలోని వీధులు కాలువలు తాగునీటి సరఫరా అయ్యప్పనేని చెరువు పరిసర ప్రాంతాలను సిబ్బందితో కలిసి విషయాన్ని తెలుసుకున్నారు. అయ్యప్ప నేని చెరువు కు పించా నది శివరాంపురం వద్ద నిర్మించిన చెక్ డాం నుండి కాలువ ద్వారా చెరువుకు నీరు చేరతాయ కట్టుకాల వీధిలో ఉన్న ఈ కాలువ పూర్తిగా మట్టితో కలుషిత నీరుతో నిండిపోయాయి. దీనివల్ల ఆయప్ప నేని చెరువుకు నీరు చేరడం లేదు. ఇది గమనించిన ఆయన జెసిబి సాయంతో పూడికలపని చేయించారు. అదేవిధంగా ఎల్బీఎస్ రోడ్డు లోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న కాలువల్లో కూడా మట్టి పేరుకుపోవడంతో దానిని కూడా జెసిబితో తొలగించారు. ప్రస్తుతం కాలువ ద్వారా అయ్యప్ప నాయనా చెరువు పూర్తిగా నీటితో నిండినది. వారం రోజులుగా మొరువ కూడా పోతున్నందున దీనికనసంధానంగా ఉన్న నాలుగు చెరువులు కూడా నిండాయి. ఈ చెరువుల నిండడంతో సుమారు రెండువేల ఎకరాలలో వరి పంట సాగు చేయనున్నారు. అయ్యప్పనేని చెరువులోని మురికి నీరంతా వెళ్లాయి. ఇతను చెరువు చూపడంతో రైతులంతా హర్ష వ్యక్తి చెందుతున్నారు.

## పుల్లంపేట పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ నందు బుధవారం గ్రామ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన గ్రామంలో ఉడుము వారి పల్లి నందు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. వీధులలో చెత్త దిబ్బలు మరియు వీధులలో పిచ్చి మొక్కలు జెసిబి ట్రాక్టర్ సహాయంతో ఊరి బయటకి తరలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## పీలేరులో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు



**పీలేరు మేజర్ న్యూస్** : పీలేరులోని కోటపల్లి జీవి చంద్రశేఖర్ రెడ్డి నగర్‌లో నిర్మితమైన శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ,ద్వాదదశి మహోత్సవాలు శుక్రవారం నుండి శనివారం వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు జీవి శ్రీనాథ్ రెడ్డి బుధవారం తెలిపారు. శుక్రవారం ఉదయం వేకువ జామున నాలుగున్నర గంటల నుండి వైకుంఠ ద్వార దర్శనం శనివారం ద్వాదశ రోజున విశేష దర్శనం మరియు ప్రత్యేకపూజా కార్యక్రమాలుఅనంతరం స్వామివారు గరుడ వాహనంపై పట్టణంలోని పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుందని జీవి శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

# భూ సమస్యలుపై నిర్లక్ష్యం తగదు

### కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం గోబ్బురువారిపల్లి, చిన్నంపల్లి గ్రామం నందు రెవెన్యూ సదస్సులకు హాజరైన కుడా చైర్మన్, టిడిపి ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలోని నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ .ప్రతి అధికారి రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై చిత్తశుద్ధితో భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలనీ .ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలనీ, రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ , రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు, ప్రజలు, కుటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఆలయంలో విస్తృత ఏర్పాట్లు

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరంగా పేరు ప్రఖ్యాతులు గడిచిన ఒంటిమిట్ట క్షేత్రం టీటీడీ మహా సంస్థానంలోకి విలీనమైన శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా టీటీడీ పర్యవేక్షకులు ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పచ్చటి మామిడి తోరణాలతో ,అరటి పిలకలతో, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరిస్తున్నారు. అదేవిధంగా పర్వదినం రోజు వేకువ జామున నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఉత్తర గాలిగోపురంలో గరుత్మంత వాహనంలో శ్రీ సీతా లక్ష్మణ సమేతుండై శ్రీ కోదండ రామస్వామి కొలువుతీరి ఉన్న సమయంలో స్వామివారిని దర్శించుకునేందుకు తండోపతండాలుగా వస్తున్న నేపథ్యంలో అత్యంత సౌకర్యవంతంగా తూర్పు భాగం నుంచి ఉత్తర భాగం గాలిగోపురం వద్దకు వచ్చేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. వేకువజాముననే ఆలయ అర్చకులు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండరామ స్వామి ఉత్సవ వరులను అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో, కనక భూషణ పుష్ప మాలికలతో దేదీప్యమానంగా అలంకరించి గరుత్మంత వాహనంపై ఉత్తర గాలిగోపురం వైపు ఆ సీన్లను గావించి ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివార్ల దర్శన భాగ్యాలను కల్పిస్తున్నారు. అనంతరము గ్రామ పురవీధుల్లో శ్రీ సీత లక్ష్మణ సమేత కోదండరామస్వామి ఉత్సవ మూర్తులను పల్లకిపై ఆ సీన్లను గావించి టీటీడీ పాలకులు ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము పంపిణీ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజు ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలిగించకుండా టీటీడీ పాలకమండలి గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. స్థానిక పోలీసులు ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం లేకుండా వాహన నిలుపుదల సౌకర్య ప్రాంతాలను ఏర్పాటుచేసి గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



## అనిబిసెంట్ యూనివర్సిటీ పనులు వెంటనే ప్రారంభించాలి

### – బీఎస్పీ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖుల డిమాండ్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో బుధవారం బి.టి కళాశాల నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.బి.టి కళాశాలలో యూనివర్సిటీ కార్యకారపాలు మొదలుపెట్టాలని ప్రభుత్వ జీవోని అమలు చేయాలని కొత్త కోర్సులను బి.టి.కళాశాలలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జనసేన నాయకులు రాందాస్ చౌదరి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ ఘన చరిత్ర గల బి.టి కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేసుకోవడానికి పార్టీలకు అతీతంగా పోరాడి సాధించుకోవాలన్నారు.రాందాస్ చౌదరి కూటమి నాయకులు,పవన్ కళ్యాణ్ తో మాట్లాడి పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ బి.టి కళాశాల కొరకు తను కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తూ యాక్షన్ టీం తీసుకొనే కార్యక్రమానికి ముందుండి తన సహాయ,సహకారాలు అందిస్తామని తెలియ జేశారు.సభకు అధ్యక్షత వహించిన బిఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను నేటి ప్రభుత్వం ఏదైతే గతంలో చంద్రబాబునాయుడు నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం బిటి కళాశాల యూనివర్సిటీ చేయాలని మాట ప్రకారం యూనివర్సిటీ చేసి తీరాలన్నారు.కేవలం కొత్త కోర్సులు ఇంప్లిమెంట్ చేస్తూ 50 కోట్ల రూపాయలు ఇస్తే బి.టి కళాశాల యూనివర్సిటీ అవుతుంది కనుక ప్రభుత్వం వెంటనే చొరవ చూపించి బి.టి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో బి.టి.కళాశాల కరస్పాండెంట్ వై.ఎస్.ముని రత్నం,సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబశివ, సిపిఎంనాయకులుపి.శ్రీనివాసులు,బాస్ నాయకులు శ్రీచందు,ముత్యాల మోహన్, వాల్మీకి సంఘం నాయకులు పులి శ్రీనివాసులు, విద్యార్థి విభాగం బిఎస్ఎఫ్ నాయకులు శ్రీనాథ్,ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మాధవ్,మరాఠ సంఘం నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్నులో వెసలుబాటు కల్పించాలి

### – అవగాహన సదస్సులో జిల్లా ఎన్.మునిగోపాల కృష్ణ సూచన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం రోటరీ క్లబ్ భవనం నందు ఆదాయపు పన్ను చెల్లింపులపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారి వంశీధర్ ముఖ్య అతిథిగాను,ఇన్కమ్ టాక్స్ మదనపల్లె ఆఫీసర్ మహమ్మద్ ఫరుక్ ఆడిటర్ ప్రసాద్,రోటరీ క్లబ్ అధ్యక్షులు చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సూర్య ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా రాష్ట్ర అధ్యక్షులు మునిగోపాలకృష్ణ, రామ చంద్రయ్య, వి.యం.నాగరాజు,జగన్ మోహన్,కృష్ణ మూర్తి,శకుంతలమ్మ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్.ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ మరియు పదవీ విరమణ చెందిన ప్రభుత్వ పెన్షనర్లు సక్రమంగా టాక్స్ చెల్లిస్తున్న మన్నారు.సీనియర్ సిటిజన్లకు ఇంకా ఎక్కువ రాయితీ ప్రకటించాలని కోరారు. మదనపల్లిలో మంచి గుర్తింపు పొందిన చార్టెడ్ అకౌంటెంట్స్ ప్రసాద్,రత్నకర్ రెడ్డి,రవి తదితరులు సీనియర్ సిటిజన్లకు మంచి సలహాలు,సూచనలు ఇస్తున్నారని గుర్తుచేశారు.టాక్స్ పేయర్స్ అసోసియేషన్ మెంబర్స్ మరియు పురప్రముఖులు పాల్గొన్నారు.

# రైతు పోలంలో కంచే తొలగింపు : రెవెన్యూ అధికారుల తీరుపై రైతు ఆగ్రహం




**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం పోలి చిన్నిల్లు గారి పల్లెలో ఆక్రమణల పేరిట బుధవారం అనుభవంలో ఉన్న రైతు పోలం కంచే ను జెసీబీ సహాయంతో రెవెన్యూ అధికారులు కూలదోసినారు.రైతు రఘునాథ రెడ్డి కి ఐదున్నర ఎకరాల పొలం ఉంది.కొన్ని యేండ్ల క్రితం రాతి కట్టడంతో హద్దులు కట్టాడు.ఇటీవల రాతి కట్టడం తొలగించి ముళ్ళ కంచె కు రైతు రమణారెడ్డి ఏర్పాటు చేసుకున్నాడు అయితే ఆర్ అండ్ బి అధికారులు కొంత రోడ్డు వైపు ఉన్న స్థలం ఆర్.అండ్ బి పరిధిలోకి వస్తుందని రెండు మీటర్లు వదిలి కట్టుకోవాలని కోరారు. అందుకు సమ్మతించిన రైతు రెండు మీటర్లు స్థలం వదిలి కంచి వేశారు.ఆర్.అండ్ బి అధికారులు తిరిగి నాలుగు మీటర్లు వదలాలని రైతును కోరారు.రైతు రఘునాథ రెడ్డి తనకు ముందస్తు నోటీసులు ఇస్తే తాను వారు చెప్పిన ప్రకారం చేస్తానని అధికారులను కోరారు. అయితే తదుపరి వారు కాకుండా రెవెన్యూ అధికారు లు జోక్యం చేసుకొని కంచెను తొలగించాలని రైతు రఘునాథరెడ్డిని కోరారు. నాకు నోటీసులు ఇస్తే తాను అందుకు అనుగుణంగా నడుచుకుంటానని తాసిల్దార్ కు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ను కోరారు.అందుకు వారు రెండు నెలల పాటు జాప్యం చేసి,ఇదే పొలం చుట్టూ ఉన్న ఆక్రమిత పొలాల జోలికి పోకుండా బుధవారం రైతు రఘు నాథ రెడ్డి కంచెను జెసిబి తో తొలగిం చారు.అంతే కాకుండా పట్టాలాండ్ కూడా రెవిన్యూ రికార్డులో లేదని దాని కంచి కూడా తొలగించారు. అదనపు స్థలం తో పాటూ పట్టా ల్యాండ్ కంచే ముందస్తు నోటీసు లేకుండా తొలగింపు పై రైతురఘునాథరెడ్డిఆవేదన వ్యక్తం చేశారు,తనకు న్యాయం చేయాలనీ రైతు రఘు నాథ రెడ్డి కోరారు. తొలగింపును స్వయంగా తాసిల్దార్ పీర్ మున్ని పర్యవేక్షిం చారు. దీనిపై మీడియా వివరణ కూరగా ప్రభుత్వ భూమిలో కంచ నాటడంతో కంచెను తొలగించామని అలాగే పట్టా భూమిలో కంచను తొలగించలేదని స్థానిక తాసిల్దార్ వీరు మున్ని వివరణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. వి.ఆర్.ఓ. రూరల్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# రైతు సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు

### నోడల్ అధికారి జయరాముడు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** రైతుల భూములు పరిష్కరించేందుకుకోసమే రెవిన్యూ సదస్సులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని భూ సమస్యల స్పెషల్‌నోడల్ అధికారి జయరాముడు పేర్కొన్నారు మండల పరిధి లోని అక్కంపల్లి పంచాయితీ భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు స్థానికమండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో రైతుల భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు భూ సమస్యలపై అప్పటికి అప్పుడే కొన్ని సమస్యలు పరిష్కరిస్తారని ఈ అవకాశాన్ని రైతు లు సద్వి నియోగం చేసు కోవాలన్నారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న మాట్లాడుతూ సదస్సులో 13 దరఖాస్తులు వచ్చాయని భూమి పాస్ పుస్తకాల మోటేషన కోసం డీకేటి భూముల ఆన్లైన్ బాగా పరిష్కారాలు పలు భూ సమస్యలపై దరఖాస్తు చేసు కున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ వెంకట సుబ్బయ్య విలేజ్ సర్వేయర్ కీర్తనసబ్‌వీఆర‌ఓబసయ్యసంబంధిత శాఖల అధికా రులు పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయాలని సీఎంకు వినతి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలంలోని గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేసినట్లు రిటైర్డ్ సప్తగిరిబ్యాంకు మేనేజర్ జిఎం గిరిజన నాయకుడు మూడే జయరాం నాయక్ పేర్కొన్నారు. మండలంలోని ఆరోగ్య పురం,ఎన్ జె ఆర్ కాలనీ,పరికి బండ బిడికి, కటారు ముడుకు , పెద్ద బిడికి,చిన్నబిడికితో పాటుతో పాటు పలు తాండాలలో (గిరిజన గ్రామాలు) సీసీ రోడ్లుతాగునీటి సమస్యలు ఉన్నాయని అలాగే మౌలిక సదు పాయాలు కల్పించాలని కుప్పం పర్యటనలోని తుడా దగ్గర కలిసి ముఖ్య మంత్రికి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలియజేశారు

# ఆట స్థలం, స్మశానాలు కేటాయించాలి

### – రెవెన్యూ సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు వినతి

**కలికిరి మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామంలోనూ ఆట స్థలాలు, స్మశాన వాటికలకు భూమిని కేటాయించాలని సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తాసిల్దారుకు విన్నవించుకున్నారు. బుధవారం గుట్ట పాలెం లో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామంలో యువకులు ఆట స్థలం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వెంటనే ఆటస్థలం కేటాయించాలని కోరారు. అలాగే జి బర్నేపల్లి, కె.బర్నేపల్లి, సి బర్నేపల్లికి స్మశానవాటికలు ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ సదస్సు జరుతున్నట్లు గ్రామం మొత్తం ప్రచారం చేయకపోవడం వలన అనేక గ్రామాల ప్రజలకు తెలియలేదన్నారు. అదే విధంగా ప్రజలు ఇస్తున్న అర్జీలకు రసీదులు కూడా ఇవ్వకుండా తీసుకొని తర్వాత ఆన్లైన్ చేస్తామని నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారని. కొన్ని ఆన్లైన్ చేయము,అవసరం లేదని చెప్పడం సరైంది కాదన్నారు. ప్రజలకు జవాబుదారుతనంగా ఉండాలని కనీసం ఆన్లైన్ చేస్తే సమస్య పరిష్కారం అయిందో లేదో తెలుస్తుందని ప్రతి అర్జీని ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చిన అర్జీ ఆన్లైన్ చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేరకుండా పోతుందని తెలిపారు. విస్తృతంగా ప్రజలకు అందరికీ రెవెన్యూ సదస్సు జరుగు తున్నట్లు దండోరా రూపంలో కూడా వేయకపోవడం సరైంది కాదన్నారు. అధికారులు రాజకీయాలను పక్కనపెట్టి రాజకీయాలకు అతీతంగా పనిచేయా లని



పంచాయతీలో ప్రజల భూములకు సంబంధించిన సర్వే నంబర్లు ఒకరివి ఇంకొకరికి మారిపోవడం జరిగిందని వాటిని రీ సర్వేలో కూడా సరిదిద్దలేదన్నారు. ఇప్పుడైనా వాటిని సరిదిద్దాలని కోరారు. ప్రజలు అత్యధికంగా ఇబ్బందులు పడుతున్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరాలంటే రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి భూ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

# మానవత్వం మంట కలుస్తున్న వేళ

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు మానవులలో కూడా మానవత్వం ఉండదా అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుందని జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు తిమ్మాయిపాలెం క్రాస్ రోడ్డు వద్ద ఒక సాదాసీదా ఎస్టీ కుటుంబానికి చెందిన ఓ మేకను వాహనం ఢీకొని ఆ మేక అక్కడికక్కడే చనిపోయినట్లు విశ్వసనీయ సమాచారము వాహన దారులు ఆ మేకను ఢీకొన్న వెంటనేవారు వెళ్లిపోవడం తర్వాత గమనించిన ఆ వ్యక్తి తీవ్ర ఆందోళన చెంది ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది అలాగే చిట్వేల్ పరిసర ప్రాంతాలలో జరిగిన సంఘటనచిట్వేలేప్రజలనుఉక్కిపడేలా చేసింది హిందువులకు అతి పవిత్రమైన జంతువు అయినా గోవును వాహ వాహనం ఢీకొని ఆ గోవు ప్రమాదకర స్థాయిలో దెబ్బలు తగలడంతో రెండు కాళ్లు పనిచేయక ఇప్పటికి కూడా ప్రాణం పోక నరకయాతన అనుభవిస్తున్నది పర్యావరణ పరిరక్షణ వాదులు జంతు ప్రేమికులు సంఘ సేవకులు వాహనదారులను మితిమీరిన వేగం ప్రమాదకరమని మనుషులతో పాటు జంతువులకు కూడా ప్రాణం ఉందని జంతువులనుఅలాఢీకొట్టివాటిప్రాణానికిముప్పుతేవద్దని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని వారు కోరుచున్నారు ప్రతి ఒక్కరిలో మానవత్వం ఉండాలని జంతువులకైనా ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి తక్షణమే ప్రథమసికిత్సకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఉండాలని కోరడం జరిగింది





# గోకుల షెడ్ల నిర్మాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలంలోని గోకుల షెడ్ల నిర్మాణాలనుఆకస్మికతనిఖీచేసిపనులువేగవంతంగాచేయాలనిఎంపీడీవో సూచించారు. మండలంలోని వంతాటిపల్లి, మూలపల్లె, జ్యోతి, మాచుపల్లి గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులు నిర్మిస్తున్న గోకుల షెడ్ల నిర్మాణాలను ఆమె బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫణి రాజకుమారి బుధవారం మాచుపల్లి గ్రామంలో మాట్లాడుతూ మాట్లాడుతూ గోకుల షెడ్లు నిర్మాణాలను వేగవంతంగా పనులు చేసి శనివారం లోపలపూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఈనెల 11,12, తేదీలలో ప్రారంభోత్సవంజరుగుతుందనిషెడ్లనిర్మాణా పనులు వేగవంతంగా చేయాలని రైతులకుసూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో నరసింహులు సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయభాస్కర్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు



# వర్మి కంపోస్ట్ ద్వారా ఎరువు తయారీకి శ్రీకారం

### ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి




**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని డంపింగ్ యార్డులలో వర్మీ కంపోస్ట్ (వానపాములు ఎరువు) తయారీకి శ్రీకారం చుట్టినట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గోపిదిన్నె డంపింగ్ యార్డ్‌లో వానపాముల పెంపకం ప్రక్రియను పరిశీలించారు. గ్రామాలలో సేకరించిన తడి పొడి చెత్త ను డంపింగ్ యార్డ్ లో చేర్చి ఎరువులుతయారుచేసిరైతులకుసరఫరాచేయడానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పంచాయతీల పరిధిలో పనిచేసే గ్రీన్ అంబాసిడర్లు ఈ వర్మి కంపోస్ట్ తయారీపై శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం గోపిదిన్నె కొటాల సచివాలయాలనుతనిఖీచేసిసంతృప్తివ్యక్తంచేశారు. గ్రామాలలోని సమస్యలపై కార్యదర్శిలు,సచివాలయసిబ్బందిపరిష్కారానికిముందుండాలని ఆదేశించారు.ఆయనవెంటకార్యదర్శి సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## కూటమిప్రభుత్వ పనితీరు భేష్ అంటున్న ప్రజలు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కొన్ని రోజులుగా సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఊరట కలిగింది వైయస్సార్ సర్కిల్ దగ్గర గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా ఉండేది రాష్ట్రవ్యాప్తం గా ప్రభుత్వం సంక్రాంతి లోపు ఎక్కడా కూడా రోడ్ల పైన గుంతలు ఉండకూడదని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో కచ్చితంగా పని పూర్తి చేయించడంలో ఎమ్మెల్యే ఆరవశ్రీధర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కూడా గుంతలు ఉండకూడదని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ఆగ మేఘాల మీద పనులు చేస్తున్నారు నాయకత్వం పటిష్టంగా ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుంది అనేదానికి ప్రత్యేక నిదర్శనం కోడూరు నియోజకవర్గంలో జరుగుతున్న పనులు ముఖ్యంగా చిట్వేలి మండల ప్రజలు అంబేద్కర్ సర్కిల్లో సమస్య పరిష్కారం కావడంతో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అపార చాణిక్యుడు చంద్రబాబు నాయుడు కార్యదీక్ష పరుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సమర్థవంతమైన పరిపాలన ప్రజలకు అందుతుందని ప్రజలు కొనియాడుతున్నారు





## శ్రీ గుండాల నీలకంఠేశ్వర దేవస్థానానికి రోడ్డుకు పూజ

### కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలంలో వై కోట గ్రామం నుండి అడవి మార్గంలో శ్రీశ్రీశ్రీ గుండాల నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు 2.50 కిలో మీటర్ల సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి కుడా చైర్మన్, టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి భూమి పూజను నిర్వహించారు. అభివృద్ధి అంటే ఇలా ఉండాలి అని చేసి ముక్కా రూపానంద రెడ్డి చూపిస్తున్నారు.సంపూర్ణ గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న ముక్కా రూపానంద రెడ్డికి దారి పొడవునా ముక్కారూపానంద రెడ్డి కి వాయిద్యాల మధ్య బాణాసంచా, గజమాలలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు ఆనందోత్సాహాలతో బుధవారం ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామం నందు ఎన్నో సంవత్సరాల నుంచి వై కోట నుండి శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు అడవి మార్గంలో రోడ్లు లేక ఎక్కడెక్కడ నుండో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని , గ్రామ ప్రజలంతా కలిసి ముక్కారూపానంద రెడ్డి కి తెలుపగా వెంటనే స్పందించి ఆయా అధికారులతో మాట్లాడి రోడ్డును శాంక్షన్ చేపించి,బుధవారం 2 కోట్ల రూపాయల వ్యయంతో రెండున్నర కిలోమీటర్లు సిమెంట్ రోడ్డు, రోడ్డు మధ్య మార్గంలో కల్వర్టులు, రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## కోటకొండలో కరువు బృందం సమావేశం



**తంబళ్లపల్లె జనవరి 8 మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి మండలం కోటకొండ పంచాయతీలో బుధవారం పర్యటించిన కేంద్ర కరువు బృందానికి స్థానిక రైతులు తమ కష్టాల వెతలు నివేదించారు. ఉదయం సచివాలయంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మెగా స్వరూప్, జేడి చంద్రనాయక్, ఆధ్వర్యంలో కరువు బృందం జాయింట్ సెక్రెటరీ పెరందేవి, డిప్యూటీ డైరెక్టర్ సుప్రియ, రీసెర్చ్ ఆఫీసర్ అనురాధ బృందాలు రైతులతో కరువు నష్టం పై సుదీర్ఘ విచారణ జరిపారు. రైతులు వేరుశనగ, టమోటా ఇతర పంటలు సకాలంలో వర్షాలు లేక పూర్తిగా పంట నష్టం వాటిల్లిందన్నారు. పశువులకు పశుగ్రాసం లేక పాల దిగుబడి తగ్గిందని, ఉపాధి హామీ కరువు పనులు విరివిగా కల్పించి పని దినాలు పెంచాలని, పంట నష్టపరిహారం, విరివిగా సబ్సిడీ రుణాలు, పశుగ్రాసం ఏర్పాటు చేయాలని కోరారు. జాయింట్ సెక్రెటరీ ఫెరందేవి మాట్లాడుతూ రైతుల కరువు కష్టాలను కళ్ళారా చూడటమే కాకుండా రైతుల ఆవేదన గుర్తించామని, కరువు నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె ప్రాంతంలోని కరువును స్థానిక రైతులు, ప్రజల పడుతున్న కష్టనష్టాలతో పాటు సమస్యలను గుర్తించామని కరువు నివేదికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శివశంకర్, పశుసంవర్ధక శాఖ ఏడి సుమిత్ర, ఏవో రమణ కుమార్, తాసిల్దార్ హరిప్రసాద్, మండల పశు వైద్యాధికారిణి సుజనశ్రీ, టిడిపి నాయకులు చిన్న రెడ్డప్ప, రాజేష్, గురుమూర్తి, మోపూరి రెడ్డప్ప, సర్పంచ్ తాళ్ల చంద్రశేఖర్, వాటర్షెడ్ చైర్మన్ మల్లికార్జున రెవెన్యూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మేలైన పెయ్యా దూడలు



**రాజంపేట మేజర్ న్యూస్ :** రాజంపేట మండల పరిధిలోని నారాపురెడ్డిపల్లె గ్రామంలో బుధవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లీగ్ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో 10 లింగనిర్ధారిత వీర్యం దూడలు 38 కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో రాజంపేట ఉప సంచాలకులు డా విజయ భాస్కర్ రావు ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సహాయ సంచాలకులు, డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు, ఎడాడికి ఒక దూడ ప్రాముఖ్యతను వివరించారు.కడప డిఎల్ డిఏ డా శివ రామిరెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం 1350 రూపాయలు ధర నిర్ణయించి లింగ నిర్దరిత వీర్యం ప్రవేశపెట్టారు. సబ్సిడి రూ 850/- రైతు 500 చెలిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తోంది. వాటి ప్రాముఖ్యతను రైతు సోదరులు ఉపయోగించుకోలన్నారు డా శరత్ మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ, దూడల యాజమాన్య పద్దతులు గురించి వివరించారు.డాక్టర్ భాగ్యవతి మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశవ్యాదులు, దూడల పెంపకం లింగనిర్ధారణ వీర్యం వల్ల లాభాలను వివరించారు, ఈ కార్యక్రమములో వరదయ్య, జె.వి.ఓ వెంకటసుబ్బయ్య, ఎల్ ఎస్ ఏ, ఆనంద్ బాబు వి ఎల్ ఓ, పెంచల్ రాజు వి ఎల్ ఓ, భాను జేఏఈఓ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొనారు...



## ఎంఎస్ఎంఈ భారత ప్రభుత్వ ఆవాస సంస్థగా విశ్వం కళాశాల

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్, సూక్ష్మ, చిన్న మధ్య తరహా భారత ప్రభుత్వ ఆవాస సంస్థగా గుర్తింపు పొందింది.మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రభుత్వానికి చెందిన విశ్వం ఇంజనీరింగ్ కాలేజీని ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ - ఎంఎస్ఎంఈ ఛాంపియన్ స్కీమ్ పరిధిలో ఆవాస సంస్థగా గుర్తించింది. హోస్ట్ ఇనిస్టిట్యూట్ అనేక రంగాల నుండి అడ్వాన్స్ ఆవిష్కరణల ఆలోచనలను అన్వేషించవచ్చు,ఇవి ఉత్పాదకులు లేదా విద్యార్థులు కావచ్చు. హోస్ట్ సంస్థ అనేక రంగాల నుండి పరిశోధకుల,విద్యార్థుల కొత్త వినూత్న ఆలోచనలను అన్వేషించవచ్చు. ఈ పథకానికి లక్ష్యం ప్రమోట్



అండ్ సపోర్ట్ మరియు సృష్టిని ప్రోత్సహించడం మరియు ఎంఎస్ఎంఈల యొక్క కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడాన్ని ప్రోత్సహించడం మరియు తమ ఆలోచనలను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ స్థాయిలో గుర్తించేందుకు సహాయపడడం. ఈ పథకం వ్యాపారం విస్తరించడంలో ఎంఎస్ఎంఈలకు సలహా ఇచ్చే ఈనెబుల్లతో వినియోగాన్ని మద్దతు ఇస్తుంది. ఈ పథకంకు సంబంధించిన ఆర్థిక సహాయం ప్రతి ఆలోచనకు గరిష్ఠంగా రూ.15 లక్షలు హోస్ట్ సంస్థకు ఐడియాలను అభివృద్ధి చేయడానికి మరియు పోషించడానికి ఇవ్వబడుతుంది. సాంకేతిక కాలేజీల, విశ్వవిద్యాలయాల, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల/ సంసంస్థలు,ఆర్ అండ్ డి సంస్థలు మొదలైన వాటి విద్యార్థులు/ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఈ విషయంపై మాట్లాడుతూ విశ్వం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ శ్రీ ఎం ప్రభాకర్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి రమణారెడ్డి విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ సదావకాశాన్నిఅందరూసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎస్ఎంఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ నందకిషోర్ ని అందరూ అభినందించారు.

## ప్రతి చిన్న కేసును రెఫర్ చేయడం అలవాటుగా మారింది

### - వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం - మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆరోపణలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లెను మెడికల్ హబ్ చేసి పేదలకు వైద్య సౌకర్యాలు పెంపొందించేకు గత వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తే నేటి కూటమి ప్రభుత్వం వైద్య సౌకర్యాలు నిర్వీర్యం చేసి ప్రభుత్వ ఆసుపత్రి,వైద్య కళాశాల ప్రయివేటు పరం చేయడానికి కుట్రలు చేస్తోందని మదనపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ తీవ్ర విమర్శలు గుప్పిం చారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లిలో ప్రభుత్వ వైద్యం పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లి మెడికల్ హబ్ చేయడానికి ఎంపి మిథున్ రెడ్డి ఎంతో చొరవ తీసుకుని జిల్లా ఆసుపత్రిలో




సౌకర్యాలు,మెడికల్ కాలేజ్ తీసుకు వచ్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లా ఆసుపత్రి ప్రయి వేటీకరణ చేయడానికి వైద్య సేవలు అందకుండా చేస్తోందని విమర్శలు చేసారు. అన్ని కేసులు రేఫర్ చేయడం పేదలపై భారం పడుతోందన్నారు. ప్రతి చిన్న విషయానికి స్కానింగ్ చేయమని రోగులకు డాక్టర్ సూచించడం,చివరికి రేఫర్ చేయడం,అక్కడ మళ్ళీ స్కానింగ్ తీయడం భాగంగా మారిందన్నారు. మదనపల్లి ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించడానికి స్పెషాలిటీ డాక్టర్లు లేకపోవడం,వున్న వారు డిప్యూటేషన్ పైన వుండటం శోచనీయమన్నారు. మరోవైపు మెడికల్ కాలేజ్ కూడా ప్రయివేటు రంగానికి అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం,నేతలు ప్రజా అవసరాలను గుర్తించి వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌లో సౌకా ర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం కాకుండా చూడాలని కోరారు.